నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 03, మే 2025 16 పేజీలు


## వైభవంగా తిరునక్షత్ర మహోత్సవం



16లో...

# విపక్షాల విజయం

- స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి గణన
- రూ. 13వేల కోట్లు ఖర్చు అంచనా
- చారిత్రాత్మక నిర్ణయం అంటున్న బిజెపి కులగణను స్వాగతిస్తున్న ప్రతిపక్షాలు
- దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందంటున్న బీసీ సంఘాలు
- గణన కేంద్ర జాబితాలోని అంశమంటున్న కేంద్ర ప్రభుత్వం

2లో..



ప్రభాతవార్త,నడిగూడెం,(సూర్యాపేట)

కుల గణనపై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో పలు పార్టీలు పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. ఇప్పటికీ ఇంకా ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగింది. భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పదేపదే కుల గణనపై ప్రచారము చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకొస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాలేదు.

## ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. మే 2

నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్ష పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పరీక్షకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 2087 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.



8లో...



2లో...

## భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వాన నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాలను పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా వాచ్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటిబొట్టుని ఒడిసిపట్టి భూమి లోకి ఇంకింప చేయడానికి వివిద వాన నీటి సంరక్షణ పద్ధతులను పాటించాలని కలెక్టర్ తెలిపారు.

# వేతనాల...వేదనలు



2లో..

మూడు నెలలుగా జీతాలులేక అవస్థలు

అర్ధాకలితో అలమటిస్తున్న ఉపాధి హామీ

భువనగిరి, మే 2 (ప్రభాతవార్త :

దినం పనిచేస్తే పోటగడవని చిరుద్యోగులకు నెలల తరబడి వేతనాలు అందకపోతులతో అర్ధాలతో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది. గత రెండు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఈ పథకాన్ని నమ్ముకుని అనేకమంది నిరుద్యోగులు జీవన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఉపాధి పథకంలో పనిచేసే నిరుద్యోగులే కీలకపాత్ర పోషిస్తున్న వారిపై మాత్రం కనికరం కరువైంది. రోజు పనిచేస్తే పూట గడవని చిరుద్యోగులు నెలలు తరబడి వేతనాలు అందకపోతుండడంతో దొరికిన చోటల్లా అప్పులు అప్పులు చేసి బతుకు పోరాటాన్ని వెళ్లదీస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 15 మంది ఏపీవోలు ,13 మంది ఈసీలు, 38 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 66 మంది టీఏలు, 265 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ,ప్లాంటేషన్ మేనేజర్ఒకరు ,సూపర్ వైజర్ ఒకరు చొప్పున ఉపాధి హామి పథకంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు లేకపోవడంతో చివరకు అప్పులు చేసి కిరాణా సామాన్లు కొనుక్కొని జీవన పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొన్నది.

## వ్యవసాయం,చేనేత రంగాలు రెండు కళ్లు

- ప్రపంచంలో చేనేత రంగానికి గుర్తింపు తెచ్చిన ప్రాంతం పోచంపల్లి
- నేతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- చేనేత కార్మికులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన మాట ప్రకారం చేనేత రుణమాఫీ చేసాం
- రాష్ట్ర వ్యవసాయ, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

14లో...

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :




# ధాన్యం నిల్వలు పెంచుతాం

- అదనపు గోదాములు నిర్మిస్తాం...
- హుజూర్నగర్ నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్
- మంత్రి ఉత్తమ్ సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి
- మఠంపల్లి లో సంతను ఏర్పాటు చేస్తాం
- నూతన సబ్ మార్కెట్ యార్డ్ ల ఏర్పాటుకు కృషి
- అదనపు గోదాముల నిర్మాణం చేపడతాం



2లో..

## విపక్షాల విజయమిది

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కుల గణనపై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో పలు పార్టీలు పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. ఇప్పటికీ ఇంకా ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగింది. భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పదేపదే కుల గణనపై ప్రచారము చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకొస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాలేదు. అయినప్పటికీ రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి రాష్ట్రంలో నిర్వహించిన సర్వే ప్రకారం 56.32!! మంది బలహీన వర్గాల ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా సర్వే నివేదికను అసెంబ్లీ ముందు పెట్టి ఓ బీసీలకు విద్య ఉపాధి రాజకీయ రంగాలలో 42!! రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానాన్ని ఆమోదించడంతోపాటు దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రతిపాదన తెలంగాణ ప్రభుత్వం పెట్టింది. దేశ రాజధానిలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిరసన కూడా తెలియజేసింది. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు ఓకే అంది. జనాభా లెక్కల తో పాటే కుల గణన వివరాలు సేకరించాలని రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత కుల గణన చేపట్టటం తొలిసారి. 1931లో బ్రిటిష్ హయాంలో జరిగిన తర్వాత తిరిగి కులగనను చేపట్టటం ఇదే మొదటిసారి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం విపక్ష పార్టీల విజయమని అంటున్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం కేంద్రంపై ఒత్తిడి తేవటంలో విజయం సాధించిందని అంటున్నారు. ప్రతిపక్షాల ఒత్తిడే కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి దారితీసింది అంటున్నారు. జనాభా లెక్కల సేకరణతో పాటు కుల గణన చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదముద్ర వేయడంతో అంతట హర్షం వ్యక్తమవుతుంది. జనాభా ప్రాతిపదికన ప్రజలకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వము కులగనన చేపట్టింది. ఎన్డీఏ కూటమి చేతిలో ఉన్న బీహార్ రాష్ట్రంలో కూడా కులగనగా జరిగింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై రోజురోజుకు ఒత్తిడి పెరుగుతుంది. పలు బీసీ సంఘాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. పార్లమెంటులో కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ విషయమై చర్చించాయి. కోర్టులో అంశము ఉన్నందున పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వము చర్చకు అవకాశం ఇవ్వలేదు. ఎట్టకేలకు కులగననకు కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పింది. ఇందుకుగాను 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. విపక్షాల ఒత్తిడికి ఎన్డీఏ ప్రభుత్వము తలవంచిందని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని విపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. పారదర్శకతతో కులగననసర్వే చేపట్టాలని ఈ మేరకు కేంద్రం వెంటనే నిధులు కూడా కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 575 కోట్లు జనాభా లెక్కల సేకరణకు కేటాయించిన సంగతి తెలిసిందే. కుల గణాంకాలు లేకుండా అర్థవంతమైన సామాజిక న్యాయం సాధికారతల అమలు అసంపూర్తిగా ఉంటుందని కాంగ్రెస్, వామపక్షాల నాయకులు అంటున్నారు. మూడు దశాబ్దాలుగా సోషలిస్టులు ఈ అంశాన్ని డిమాండ్ చేస్తూ వచ్చారన్నారు. ఈ విజయం 100!! విపక్ష కూటమికి దక్కుతుందని డంకాబజాయించి చెప్తున్నారు. ఇది చారిత్రాత్మక విజయం అని సమాజంలో అన్ని వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ కట్టుబాటును సూచిస్తుందని బిజెపి నాయకులు అంటున్నారు. ప్రజా ప్రయోజనాలకే కుల గణన చేపడుతున్నట్లు బిజెపి నేతలు స్పష్టం చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో కులగనన పేరుతో తమకు అనుకూలంగా సర్వేలు చేపట్టి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్న నేపథ్యంలో ప్రజాభిప్రాయం మేరకు సామాజిక సామరస్యాన్ని దృష్టిలో ఉంచుకొని కుల గణన చేపట్టాలని నిర్ణయించుటకు మంచి పరిణామం అని బిజెపి నాయకులు అంటున్నారు. 2011లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వము సుమారు 5 వేల కోట్లు ఖర్చు చేసి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించినప్పటికీ ప్రణాళిక లేని కారణంగా తప్పులు తడకగా మారిందని బిజెపి నాయకులు విమర్శిస్తున్నారు. 1931లో ఆగిపోయిన కుల గణన 94 సంవత్సరాల తర్వాత తిరిగి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టటం హర్షించదగ్గ విషయమని బిజెపి నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది కాంగ్రెస్ విజయమని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం అర్థరహితమని బిజెపి నేతలు అంటున్నారు. కాగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం గణన అనేది కేంద్ర జాబితాలో 69వ అంశంగా ఉంది. ఈ నేపథ్యంలో జనగణన కుల గణన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుంది. పలు రాష్ట్రాల్లో గణన చేసే అధికారాలు లేకపోయినా సర్వేల పేరుతో కులాల లెక్కలను అశాస్త్రీయంగా సేకరించాయని బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. సమాజంలో చీలికలు రాకూడదని ఉద్దేశంతో శాస్త్రీయంగా కులగనన నిర్వహించేందుకు కేంద్ర రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించింది. వెనకబడిన వర్గాల సాధికారత,వారి ప్రగతికి తీసుకున్న నిర్ణయం బాటలు వేస్తుందని అణిచివేతకు గురైన వర్గాల హక్కులు గౌరవాన్ని కేంద్ర నిర్ణయం పునరుద్ధరిస్తుందని బిజెపి నాయకులు అన్నారు. కాగా కుల గణనకు తెలంగాణ మోడల్ గా నిలుస్తుందని కేంద్రం దీనిని అనుసరించాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. తెలంగాణలో కుల గణన పారదర్శకంగా చేపట్టినట్లు నాలుగు గోడల మధ్య జరిగింది కాదంటున్నారు. అంతేకాకుండా ఆర్టికల్ 15 (5) ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లపై చట్టాన్ని సూచిస్తున్నందున ఎన్డీఏ ప్రభుత్వము దీనిని కూడా అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. కాగా 1881లో తొలిసారి నిర్వహించిన జనగణలో కుల గణన కూడా చేపట్టారు. 1931లో తిరిగి ఇదే విధానము అమలు చేశారు. దేశంలో చివరిగా జన గణన 2011లో జరిగింది. 2019లో కోవిడ్ కారణంగా 2020లో నిర్వహించాల్సిన జనగణన నిలిచిపోయింది. ఈ క్రమంలో జన గణనతోపాటు కుల గణన కూడా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇక బీసీ సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. బీసీల దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని విజయం లభించిందని ఆ సంఘాల నేతలు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లకు ప్రస్తుతము అడ్డుగా ఉన్న 50!! పరిమితిని ఎత్తివేయాలని పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలని బీసీ సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బీసీల ఐక్యతకు నిదర్శనం అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కుల గణన విపక్షాల విజయమని విపక్ష నేతలు అంటుండగా బలహీన వర్గాలు సాధికారత సాధించే దిశగా నిర్ణయం తీసుకున్నామని ఎన్ డి ఏ నాయకులు స్పష్టం చేశారు. ఎట్టకేలకు సుదీర్ఘకాలంగా జరుపుతున్న పోరాటానికి తెరపడింది.

## ధాన్యం నిల్వలు పెంచుతాం

హుజూర్నగర్ (గరిడేపల్లి), మే 2, ప్రభాతవార్త :

రైతుల అవసరాలను తీర్చే లక్ష్యంగా... ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించే విధంగా.... వ్యవసాయ మార్కెట్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హుజూర్నగర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి ప్రగడ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ తెలిపారు. గత నెల 24న నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం బురుగడ్డ గ్రామంలోని తన నివాసంలో ప్రభాతవార్తతో ఆమె మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మార్కెట్ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తానని, ఈ ప్రాంత రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. దినదిన అభివృద్ధి చెందుతున్న హుజూర్నగర్ పట్టణంలో ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్ రైతులకు వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. హుజూర్నగర్ మార్కెట్ పరిధిలో ఉన్న హుజూర్నగర్, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల రైతుల అవసరాలను తీర్చే విధంగా మార్కెట్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. హుజూర్నగర్ మార్కెట్ పరిధిలో ఉన్న గరిడేపల్లి, మఠంపల్లి మండలాల్లో సబ్ మార్కెట్ యార్డులు ఉన్నాయని తెలిపారు. మిగిలిన మండల కేంద్రాలలో కూడా సబ్ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుంచి మార్కెట్ కి వచ్చే ఆదాయం వనరులు, ఇతర నిధులు కాకుండా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించి మార్కెట్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ప్రస్తుతం హుజూర్నగర్ మార్కెట్ పరిధిలో ఉన్న 22 గోదాములలో 24 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ ఉంచవచ్చని తెలిపారు. వీటిలో హుజూర్నగర్ పట్టణంలోని మార్కెట్లో 16 గోదాములు, మఠంపల్లి మండలం లోని మార్కెట్ యార్డులో మూడు గోదాములు, గరిడేపల్లి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో మూడు గోదాములు ఉన్నట్లు ఆమె తెలిపారు. హుజూర్నగర్ మార్కెట్లో ఉన్న 16 గోదాములలో 18,330 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ ఉంచవచ్చని, గరిడేపల్లి లోని మూడు గోదాములలో 3300 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, మఠంపల్లి మండలంలోని మూడు గోదాములలో 3300 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు. వీటిలో శిథిలావస్థలో ఉన్న గోదాములను గుర్తించి వాటి స్థానంలో నూతన గోదాములను నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదనపు గోదాముల నిర్మాణంతో ఈ ప్రాంత రైతులు ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. మార్కెట్లలో సబ్ మార్కెట్ల పరిధిలో సిసి రోడ్లు లేని చోట్ల వాటిని నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులు పంటలు చేతికొచ్చిన సమయంలో ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు మార్కెట్ యార్డులలో ప్లాట్ ఫామ్ లేనిచోట కొత్తవి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుజూర్నగర్ మార్కెట్ పరిధిలో 1980 ప్రాంతంలో సంతను నిర్వహించేవారని అట్టి సంతను కోదాడు కు తరలించారని తెలిపారు. ప్రస్తుతం హుజూర్నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలంలో సంతను ఏర్పాటు చేసి లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. మఠంపల్లి మండలం ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు కావడంతో ఈ సంతకు ఎంతో ప్రాధాన్యత ఉండే అవకాశం ఉంటుందని అలాంటి సంతను మళ్ళీ ఏర్పాటు చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. హుజూర్నగర్ మార్కెట్ పరిధిలోని చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో స్థలాలను సేకరించి నూతన గోదాములను నిర్మించేందుకు కృషి చేస్తానని, వీటి నిర్మాణం ద్వారా ఆ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆమె తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తామని చైర్మన్ మంత్రి ప్రగడ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ ప్రభాతవార్తకు వివరించారు.

## వేతనాల ..వేదనలు

భువనగిరి, మే 2 ప్రభాతవార్త : దినం పనిచేస్తే పోటగడవని చిరుద్యోగులకు నెలల తరబడి వేతనాలు అందకపోతులతో అర్థాలతో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది. గత రెండు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఈ పథకాన్ని నమ్ముకుని అనేకమంది నిరుద్యోగులు జీవన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఉపాధి పథకంలో పనిచేసే నిరుద్యోగులే కీలకపాత్ర పోషిస్తున్న వారిపై మాత్రం కనికరం కరువైంది. రోజు పనిచేస్తే పూట గడవని చిరుద్యోగులు నెలలు తరబడి వేతనాలు అందకపోతుండడంతో దొరికిన చోటల్లా అప్పులు అప్పులు చేసి బతుకు పోరాటాన్ని వెళ్లదీస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 15 మంది ఏపీవోలు ,13 మంది ఈసీలు, 38 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 66 మంది టీఏలు, 265 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ,ప్లాంటేషన్ మేనేజర్ఒకరు ,సూపర్ వైజర్ ఒకరు చొప్పున ఉపాధి హామి పథకంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు లేకపోవడంతో చివరకు అప్పులు చేసి కిరాణా సామాన్లు కొనుక్కొని జీవన పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొన్నది. కంప్యూటర్ల ఆపరేటర్ల బాధలు వర్ణనాతీతం గత ఏడాది కాలంగా అడ్మిషన్ చార్జీలు చెల్లింపు లేకుండా పోవడంతో కిరాణం జనరల్ స్టోర్ లో అప్పులు చేసి కార్యాలయ నిర్వాణకు సంబంధించిన సామాగ్రిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన్న ప్రభుత్వం నుంచి కనికరం కరువైంది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంసిబ్బంది చాలీచాలనీ వేతనాలు, అధిక పనిభారంతోఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ పేద కూలీలకుజాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఉపాధి కల్పన,సుస్థిర ఆస్థుల కల్పన, గ్రామీణ పేదల జీవనోపాధి వనరులను శక్తివంతం చేసే కార్యక్రమాల్లో కీలకంగాపనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామీఉపాధిహామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసేఫీల్డ్ అసిస్టెంట్లకు 3 నుంచి నాలుగు నెలల వేతనాలుఅందక తీవ్ర ఇబ్బందుల మధ్య బతుకు బండిలాగుతున్నారు. ఉపాధిహామీ పనుల ప్రదేశాల వష్దారదర్శకంగా నిరంతరం పర్యవేక్షణ చేసే ఫీల్డ్ అసిస్టెంప్లరిస్థితి మరీ దయనీయంగా ఉంది. 3 నెలలుగావేతనాలు అందక అప్పులు చేస్తూ కుటుంబాల పోషణనుసాగిస్తున్నారు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట ,నల్గొండ జిల్లాలో నెలకొన్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1లక్ష43 వేల కుటుంబాలకు సుమారుగా 2లక్షల 63 వేల కూలీలకు ఇదే ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షి స్తున్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లదే కీలక బాధ్యత ఉపాధి కూలీలకు ఎంత ఎక్కువగా పనులుకల్పిస్తేఅంతభారీమొత్తంలోనిధులువిడుదలవుతాయి. కూలీలకు ఎక్కువపనిదినాలు కల్పించే బాధ్యతలో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలకభాగస్వాములు. వారికి నెలకు రూ.10 వేల వేతనం. ఉపాధిపనుల్లో హరితహారం, డంపింగ్ యార్డులు, నీటినిల్వ పనులు,పండ్లతోటల పెంపకం, నర్సరీల నిర్వహణ, చెరువుల్లోపూడికతీత వంటి పనులను పర్యవేక్షి స్తుంటారు. ఇంత చేస్తున్నాసకాలంలో వేతనాలు అందడం లేదని వారు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. తమగోడును మంత్రులకు, అధికారులకుఎన్నిసార్లు చెప్పినాపట్టించుకోవడంలేదని ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలుచెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వాన నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాలను పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సునంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా వాచ్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటిబొట్టుని ఒడిసిపట్టి భూమి లోకి ఇంకింప చేయడానికి వివిద వాన నీటి సంరక్షణ పద్ధతులను పాటించాలని కలెక్టర్ తెలిపారు. అన్నీ మున్సిపాలిటీలలో బోర్ వెల్స్ వద్ద వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలలో నూతన గృహాలకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు గృహాలలో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలలో వాననీటిని ఒడిసిపట్టేందుకు స్టోరేజ్ ఫాండ్స్ రీఛార్జ్ పిట్స్, రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్స్ తప్పక నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో రీఛార్జ్ కి అనువైన చోట వాన నీటి రీఛార్జి పిక్స్ ను ఏర్పాటు చేయాలని డిపిఒ కు తెలిపారు. అన్ని పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నిర్మించిన రీఛార్జి పిట్స్ పరిశీలించి ,ఉపయోగం లోకి తేవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనువైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వనరులు పొల్యూషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పరిశ్రమల శాఖ వారు వాన నీటి సంరక్షణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డి పి ఓ, డి ఆర్ డి ఓ లు గ్రామాలలో ఉన్న అన్ని బోర్వెల్స్కు టాకింగ్ చేసి వివరాలు పంపాలన్నారు. బోర్వెల్ రింగ్ వాహన యజమానులు తమ రిగ్ వాహనాలకు వాల్టా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్ఓసి కలిగి ఉన్న వారు మాత్రమే బోర్ వెల్స్ డ్రిల్ చేయటానికి అర్హులని తెలిపారు, వాల్టా యాక్టివ్ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వీవి అప్పారావు, భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునందన్ రెడ్డి ,ఇరిగేషన్ ఎస్సీ శివధర్మ తేజ ,ఆర్డబ్ల్యూఎస్ అధికారి అరుణాకర్ రెడ్డి ,జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి బాలు నాయక్, డిపిఒ యాదయ్య, ఈ సెక్షన్ సూపర్డెంట్ వినోద్ కుమార్ , మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి ,అశోక్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జీవిత ఖైదీని పట్టుకున్న పోలీసులు

**గుంటూరులో నిందితుడు అరెస్ట్ న-కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ**

*ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

పెరోల్ పై వచ్చి గత ఆరు సంవత్సరాలుగా అజ్ఞాతంలోకి వెళ్లి శిక్షణ తప్పించుకొని తిరుగుతున్న జీవిత ఖైదీని కోదాడ డివిజన్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. కేసుకు సంబంధించి పూర్వాపరాలను జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.సూర్యాపేట జిల్లా, కోదాడ పోలీస్ డివిజన్, మఠంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి 2012 సంవత్సరంలో, రాచకొండ (అప్పటి సైబరాబాద్) కమిషనరేట్ లోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిగా అరెస్టయ్యాడు. ఆ తదుపరి, 2015 లో రంగా రెడ్డి జిల్లా 3 వ అదనపు సెషన్స్ కోర్టు వారు, విచారణ అనంతరం, సదరు తిరుపతికి జీవిత ఖైదు శిక్షను విధించటం జరిగింది. ఆ తర్వాత శిక్షను అమలు చేసేందుకు, తిరుపతిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించటం జరిగింది. అక్కడ జైల్లో ది క్లాస్ ఖైదీగా శిక్షను అనుభవిస్తున్న బొడ్డు తిరుపతి(శిక్షా ఖైదీ నంబర్ 4358) 2019 ఆగస్టు 17వ తేదీన ముప్పై రోజుల పెరోల్ పై విడుదల కావటం జరిగింది. పెరోల్ అనంతరం తిరిగి చర్లపల్లి జైలుకు తిరిగిరాకుండా, కోర్టు విధించిన శిక్షను గౌరవించకుండా, సదరు బొడ్డు తిరుపతి, కావాలనే చట్టం నుండి గత ఆరు సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్నాడు .పరారీలో ఉన్న ఘటనపై చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ నివేదిక ఆధారంగా, మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ కేసు విషయంలో సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ ఆదేశాల మేరకు, కోదాడ డివిజన్ డీఎస్పి ఎం. శ్రీధర్ రెడ్డి ఈ కేసు వివరాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని ఆధారాలను సేకరించి, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, ఐటీ విభాగానికి చెందిన ఆర్ఎస్ఐ రాజశేఖర్ సహకారంతో ఆధునిక డేటాబేస్‌లు, ట్రాకింగ్ సిస్టమ్లు, నిఘా పద్ధతులను వినియోగించి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు.తుదకు గుంటూరు జిల్లాలో నిందితుడు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ బృందం, సీఐ చరమంద రాజు, ఎస్ఐ బాబు, కానిస్టేబుల్స్ ఎం. రామారావు, శంబయ్య తో కలిసి నిందితుడు బొడ్డు తిరుపతిని గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేశారు.విచారణాత్మక విచారణలో, నిందితుడు సదరు బొడ్డు తిరుపతి, తన అసలైన గుర్తింపును పూర్తిగా మార్చుకుని, తన స్వగ్రామం , కుటుంబ సభ్యుల నుండి పూర్తిగా సంబంధాలను తెగ తెంపులు చేసుకొని జీవిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడు గుంటూరులోని ఓ హోటల్లో పని చేస్తూ, స్థానికంగా ఉండే ఓ మహిళను కూడా వివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డాడు. ఎటువంటి ఆధారాలను తన వద్ద ఉంచుకోకుండా, తన గతాన్ని పూర్తిగా రహస్యంగా ఉంచి జీవిస్తూ పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ప్రయత్నించాడు. కోదాడ డివిజన్ పోలీసులు చేసిన ప్రత్యేక కృషితో నిందితుడిని పట్టుకొన్న ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వృత్తి నైపుణ్యత, కృషి, పట్టుదల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో ఒక ఉదాహరణగా నిలిచింది. మంచిగా పని చేసిన అధికారులకు ఎస్పి రివార్డ్ అందించారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై రాజు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం)సీనియర్ కార్యకర్త మృతి

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మే 2*



మండలంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ సభ్యుడు బోయపల్లి శంకరయ్య (60) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహంపై పూలమాల వేసి జోహార్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎంపిటిసి కుమ్మరి శంకర్ మాట్లాడుతూ శంకరయ్య మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. తాను చిన్నతనం నుండి పార్టీ సభ్యునిగా కొనసాగుతూ అనేక ఉద్యమాలలో పాల్గొనేవారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, బొల్లెదు సైదులు, శాఖ కార్యదర్శులు దండు నాగరాజు,శ్రీను, కల్లూరి యాదమ్మ, సహాయ కార్యదర్శులు అంతటి సత్యనారాయణ, మాదగొని సైదులు,బొడ్డుపల్లి హుస్సేన్, భాష, ఏనుగుల శంకర్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య కుటుంబానికి మద్దతుగా ఏఐటీయూసీ

*గరిడేపల్లి, మే 2, ప్రభాతవార్త :*



మేడే కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన తాపీ మేస్త్రి లక్ష్మయ్య మృతికి శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. గరిడేపల్లి మండలం అప్పన్నపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని చనిపోవడంతో లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఏఐటీయూసీ నేతలు ఆయన మరణాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరనిలోటుగా పేర్కొన్నారు. లక్ష్మయ్య సంఘంలో చురుకుగా పాల్గొనేవారని, ఆయన కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి యడవల్లి వెంకటేశ్వర్లు, షేక్ పెద్ద మస్తాన్, ఆనందరావు, తిరపయ్య, వీరయ్య, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*హుజూర్ నగర్ టౌన్,మే 2, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణం లోని ఫణిగిరి గట్టుకు వెళ్లే రహదారిలో వున్న గోల్డెన్ సిటీ వెంచర్ వెనకవైపున ఆత్కూరి రమేష్ కు చెందిన వ్యవసాయ పొలం లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై జి ముత్తయ్య శుక్రవారం తెలిపారు. చనిపోయి ఉన్న వ్యక్తి 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని, అతడు అక్కడ చనిపోయి ఉన్న విషయం పశువుల కాపరు లు గమనించి తమకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈ వ్యక్తి గత గత రెండు మూడు రోజుల నుండి ఇక్కడ తిరిగాడినట్లు స్థానికులు తెలిపారన్నారు. చనిపోయి ఉన్న వ్యక్తి నలుపు రంగు కలిగి, 5 ఫీట్ల పొడవు ఉండి మెడలో నలుపు రంగు దారంతో తాయత్తు ఉన్నదన్నారు. నడుముకు ఎరుపు రంగు దారంతో మొలతాడు, కుడి చేతికి ఎరుపు, పసుపు పచ్చ రంగు దారాలు చేతికి ధరించి ఉండడంతో పాటు కుడి చేతి మధ్య వేలికి రింగు ఉందని తెలిపారు. చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపడం లేదా సెల్ నెంబర్ 8712686051, లేదా 87126860012 నెంబర్ లకు కాల్ చేసి తెలపాలని ఎస్సై కోరారు

# కారు ఢీకొని వ్యక్తి మృతి



*కొండమల్లేపల్లి,2మే,ప్రభాతవార్త:*

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండమల్లేపల్లి మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే..పిఏపల్లి మండలం మేడారం గ్రామ పంచాయతీకి చెందిన చెనమోని సత్యం (55) తన ద్విచక్రవాహనంపై చేపల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఇదే క్రమంలో పని నిమిత్తం కొండమల్లేపల్లికి వచ్చి తన ద్విచక్రవాహనంపై సొంత గ్రామానికి వెళుతుండగా,చిన్న అడిశర్లపల్లి గ్రామ సమీపంలోని సంజీవని ట్రస్ట్ సమీపంలో ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో చెనమోని సత్యం అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య అంజమ్మ,కుమారుడు ఉన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# శంకర్ మృతికిచిరుమర్తి సంతాపం

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మే 2*

మండలంలోని యెల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోయేపల్లి శంకర్ అనారోగ్యంతో మృతిచెందారు.ఆయన మృతికి మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శుక్రవారం పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన కొండూరు శంకర్,కల్లూరి శ్రీను, బోయపల్లి నర్సింహ్మా,సాయి,అశోక్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



# వేణుగోపాల స్వామి దేవాలయంలో గోపూజ



*హుజూర్‌నగర్ రూరల్,మే02,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ లో కొలువై ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రము లో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు,అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు.తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. గోపూజ ప్రవాస భారతీయులు ములుగు భాస్కర్ వీణా దంపతులు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య తెలిపారు . కార్యక్రమంలో ధర్మకర్తలు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవోఎంపీ లక్ష్మణరావు, భక్తులు శ్రీనివాస్, చంద్రయ్య, నాగరాజు, సతీష్, శివ, అనసూర్యమ్మ,లక్ష్మి,స్వప్న,రాధిక,శాంతమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి

*హుజూర్‌నగర్ రూరల్,మే2,ప్రభాతవార్త:*



అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వేపలసింగారం లో చోటు చేసుకుంది.శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉల్లేందుల రాజేష్ గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఇటీవల విజయవాడ లోని ప్రైవేటు ఆస్పత్రి లో చికిత్స అందిస్తుండగా ఆరోగ్యపరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. రాజేష్ భౌతిక దేహం పై ప్రజాప్రతినిధులు, స్నేహితులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# హైవేపై వాహనదారులు అప్రమత్తంగా నడపాలి

*మునగాల మే 2 ప్రభాతవార్త*



65 నెంబర్ జాతీయ రహదారి పైన ప్రయాణించే వాహనదారులు వాహనాలను అప్రమత్తంగా నడపాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేసవికాలంలో రైతులు పశువులను విడిచిపెట్టడం వల్ల రోడ్లపైకి వచ్చి రాత్రి వేళలో రోడ్డుపైనే పశువులు పడుకోవడం రోడ్డు క్రాస్ చేయడం జరుగుతుందని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి చిన్న పెద్ద వాహనాలపై వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు . పరిమితికి మించిన వేగం తో వెళ్లడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు పక్కన భారీ వాహనాలు నిలపటం నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం తో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. యువకులు లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ నలుగురు ఇద్దరు చొప్పున మద్యం సేవించి రోడ్ల పైన విచ్చలవిడిగా వాహనాలు నడపడంతో ఎదుటివారు ప్రమాద బారిన పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పిల్లల పట్ల జాగ్రత్తగా వహించాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ఇబ్బంది పడవద్దు అని కోరారు. వేసవి కాలంలో జరిగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల గ్రామాలలో సంచరించినట్లయితే వెంటనే పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు.



## బాల విజ్ఞాన మేళ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

*కోదాడ, మే 2, ప్రభాతవార్త:*

స్థానిక జడ్పీ బాలుర ఉ న్నత పాఠశాల ప్రాంగణంలో నేటి నుండి 15 తేదీ వరకు బాలవిజ్ఞానమేళ సమ్మర్ క్యాంపు నిర్వహించ బడుతుందనీ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర బాధ్యులు బై .జాఫర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళ మూడి రమేష్, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ మండల విద్యాశాఖ, సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలవిజ్ఞానమేల సమ్మర్ క్యాంపు శనివారం ప్రారంభ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞాన మేళాలో సైన్సు ,గణితం, భాష, వ్యక్తిత్వ వికాసం, డ్రాయింగ్ తదితర విషయాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా న్యూట్రిషన్ డే



*చిలుకూరు మే 2 ప్రభాతవార్త*

చిలుకూరు లోని అంగన్వాడి కేంద్రం 4 నందు న్యూట్రిషన్ గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ నిమ్మల శుభాసు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా 0.5 సంవత్సరముల పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సునీత కేంద్రం ఉపాధ్యాయురాలు సిరికొండ కవిత ఆశా వర్కర్లు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తం పై అనుచిత వ్యాఖ్యలు తగదు

*మునగాల మే 2 ప్రభాతవార్త*



నీటిపారుదల ,సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు గంధం.సైదులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలపై మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవగాహన లేక మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 8066 కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఇప్పటివరకు 153 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ లెక్కలు తెలియకుండా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాజకీయ లబ్ది కోసమే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు లేనిపోని ఆరోపణలు చేయటం సరైనది కాదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఉధృతంగా ధాన్యం వస్తుందని వాటిని ఎప్పటికప్పుడు కాంటాలు వేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎగుమతి చేస్తుంటే జగదీశ్వర్ రెడ్డి కి కనబడటం లేదా అని ప్రశ్నించారు. రైతు ఖాతాలో కాంటలు వేసిన మూడు రోజుల్లోనే డబ్బులు వేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వీరబోయిన గురవయ్య, మామిడి వెంకట్రాం నరసయ్య, పనస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులు మృతికిమాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం

*కట్టంగూర్, మే 2 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బాల సైదులు మృతి చెందడంతో ఆయన మృతదేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై మృత దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, అంతటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల నిర్వహణ కు డిమాండ్

*నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:*

డిగ్రీ పరీక్షల నిర్వహణకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణ సమయం దగ్గర పడుతున్నప్పటికీ డిగ్రీ పరీక్షలు నిర్వహించకపోవడం అన్యాయం అంటున్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలు నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడంలో ప్రభుత్వము జాతకం చేస్తున్నందునే పరీక్షలు నిర్వహించేందుకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ముందుకు రావడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 68 వరకు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఒక్కొక్క కళాశాలకు కోటి రూపాయలకు పైగా బోధనా రుసుము ఉపకార వేతనాలు రావాల్సి ఉంది. దీంతో కళాశాలల నిర్వహణ ఇబ్బందిగా మారడంతో పరీక్షల నిర్వహణకు ముందుకు రావడం లేదు. పరీక్షలను వాయిదా వేస్తూ వస్తుండడంతో తమకు ఇబ్బంది కలుగుతుందని జూన్ మొదటి వారంలో హెడ్సెట్ లా సెట్ ఐసెట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నందున వెంటనే ప్రభుత్వము ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించి పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## పంచామృత అభిషేకం

*మునగాల మే 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో స్వయంభు శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ రామానుజ చార్యుల విగ్రహానికి 1008 వ జయంతి సందర్భంగా స్వామి వారి కి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ఇంటిపేరు వేమూరి వారి కులదైవం శ్రీ రామానుజాచార్యుల స్వామి వారి 1 008 వ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.

## పోషకాహార విలువలను వివరించాలి

*మునగాల మే 2 ప్రభాతవార్త*



పోషకాహార విలువలను వివరించాలని తాసిల్దార్ ఆంజనేయులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి నాలుగో సెంటర్ కేంద్రంలో వి హెచ్ ఎస్ ఎన్ డి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని సున్నా నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలకు పౌష్టికాహార విలువలతో అందించినప్పుడే వారికి ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని రికార్డులో నమోదు చేస్తూ అందించాలన్నారు. అంగన్వాడికి వచ్చే పిల్లల ఎత్తు బరువును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అనంతరం అంగన్వాడి నుంచి అందించేటటువంటి పౌష్టికాహారాన్ని వారు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కార్యదర్శి చంద్రశేఖర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ బెజవాడ .సరిత అంగన్వాడి టీచర్ సంధ్యారాణి ఆయా రేష్మ ఆశ వర్కర్ వనజ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రవేశానికి దరఖాస్తులు

*నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:*

202526 విద్యా సంవత్సరానికి గాను మోడల్ స్కూల్స్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీసీ, బైపీసీ, ఎం ఇ సి, సిఇసి కోర్సుల్లో చేరేందుకు ఈ నెల ఐదు నుంచి 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాఈశ్వరి తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 22న జాబితాలను సిద్ధం చేస్తారన్నారు. 26న సెలెక్ట్ అయిన విద్యార్థుల జాబితాలను ప్రకటిస్తారు. ఈనెల 27 నుంచి 31 వరకు సెలక్ట్ అయిన విద్యార్థులు ఆయా మోడల్ స్కూల్స్ లో చేరాల్సి ఉంటుంది. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను చూపించి చేరాలి. ఒక్కొక్క సెక్షన్లో 40 మంది చేరే అవకాశం ఉంది.జూన్ రెండు నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. విద్యార్థులు వివరాలకు తమ పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి తెలిపారు.




## అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

*నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:*

పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్ ను ఎస్ ఎస్ సి బోర్డు అధికారులు విడుదల చేశారు. జూన్ 3 నుంచి 13 వరకు పరీక్షలు నిర్వహించేలా టైం టేబుల్ ప్రకటించారు. జూన్ 3న తెలుగు, 4 న హిందీ, 5 న ఇంగ్లీష్, 6 న గణితము, 9న భౌతిక శాస్త్రము, 10 న బయోలాజికల్ సైన్స్, 11న సాంఘిక శాస్త్రము పరీక్షలు నిర్వహించే విధంగా టైం టేబుల్ ప్రకటించారు. ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే షెడ్యూల్ను కూడా విడుదల చేశారు.

## ప్రమాదకరంగా మారిన పశువుల సంచారం

*నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:*

ప్రధాన రహదారులపై రాత్రి వేళల్లో పశువుల సంచారం ప్రమాదకరంగా మారింది. వేసవి కాలం కావడంతో చాలామంది తమ పశువులను మేతమేసే నిమిత్తం గ్రామ వెలుపల పొలాల్లోకి వెళ్లగొడుతున్నారు. ఎండ వేడిమి కి తట్టుకోలేక చెరువుల్లో కాలువల్లో చెట్ల కింద పశువులు సేద తీర్చుకుంటున్నాయి. రాత్రి అవగానే రహదారుల పైకి వస్తున్నాయి. వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు గేదెలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై రాత్రి వేళల్లో పశువులు దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా జాతీయ రహదారి 65 పై కూడా పశువులు రాత్రి వేళల్లో సంచరిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. గేదెలు నల్లగా ఉండటంతో దగ్గరికి వచ్చేంతవరకు వాహనాలకు కనిపించని పరిస్థితి నెల కొంది. పలు గేదెలు మృత్యువాత పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. వాహనాలను రాత్రి వేళల్లో జాగ్రత్తగా నడపాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అంతేకాకుండా గేదెల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అతికిస్తే రాత్రి వేళల్లో గుర్తుపట్టే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. పశువుల సంచారము ప్రమాదకరంగా మారిన తరుణంలో పశువుల యజమానులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. వాహనదారులు కూడా తమ వాహనాలను జాగ్రత్తగా నడుపుకోవాలి.

## మండల టాపర్ కు ఘన సన్మానం



*నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:*

చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించవచ్చునని నిరూపించిన షేక్.నజ్మీన్ ను నడిగూడెం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. .మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలో 543 మార్కులతో మండల టాపర్ గా నిలవడం పట్లహర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ విద్య ద్వారానే దేనినైనా సాధించవచ్చునని భవిష్యత్తులో ఉన్నత చదువులకు అండగా ఉంటామని అన్నారు. తమ వంతు ఆర్థిక సహాయంగా 5500 అందించారు. తమ కూతురు మండల టాపర్ గా నిలవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, మక్కా మసీద్ సదర్ ఎస్. కే. రియాజ్, ఉపాధ్యాయులుమీరాజిద్దీన్ , ఇంతియాజ్, ముజఫర్ రెహమాన్, రియాజ్, ఎండి రఫీ, పాషా, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

*చిలుకూరు మే 2 ప్రభాతవార్త*

గ్తత కొద్ది రోజుల క్రితం కోదాడ బైపాస్ లో ఈ యాక్సిడెంట్ జరిగి ఒక పాపకు కాలు విరగడంతో కస్తూరి సురేషు తన హెల్పింగ్ డ్యాన్స్ ట్రస్టు మరియు స్నేహితుల సహాయంతో 2000 రూపాయలు కనెక్ట్ చేసి ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది సహకరించిన ప్రతి స్నేహితునికి ఆయన ధన్యవాదాలు తెలిపారు

# రాహుల్ గాంధీ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం అమలను స్వాగతిస్తున్నాం



*వలిగొండ మే 2 ప్రభాతవార్త:*
దేశంలో కుల గణన చేయాలన్న రాహుల్ గాంధీ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదర్శంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి అన్నారు. పిసిసి పిలుపుమేరకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని శుక్రవారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ జన గణనలో కుల గణనకు మోదీ నిర్ణయాన్ని అభినందిస్తున్నామని రాహుల్ గాంధీ ఆలోచనలు మోదీ అమలుపరచడం సంతోషంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆలోచనలను తీసుకొని భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, డైరెక్టర్ రాచమల్ల తిరుపతి, నాయకులు బత్తిని సహదేవ్, లింగయ్య, నాగేష్, వెంకటేష్, చెరుకు శివయ్య, దండు మల్లికార్జున్, చిలుకూరు సత్తిరెడ్డి, కుంభం నారాయణరెడ్డి, గజ్జల అమరేందర్, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి



*భువనగిరి రూరల్ మే 02 ప్రభాతవార్త*
:తెలంగాణ పాడి రైతుల సంఘానికి రావలసిన బోనస్ చెల్లించి, ఐదు నెలల బకాయి బిల్లులు వెంటనే చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మదర్ డైరీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లు చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు, కోకన్వీనర్ పెసరకాయల జంగారెడ్డిలు శుక్రవారం హయత్ నగర్ లోని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ డైరీ సంస్థ పాడి రైతులకు రావలసిన ఐదు బిల్లులు పెండింగ్ లో ఉంచి పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు. పాలకవర్గాలు చేసిన తప్పిదాలే దీనికి కారణమని, పాడి రైతుల కష్టార్జితంతో కూడబెట్టిన ఆస్తులను అమ్మొద్దని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను వెంటనే పాడి రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా లీటర్ పాలకు ఐదు రూపాయలు ఇన్సెంటివ్ రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. ప్రతి పది రోజులకు ఒసారి పాల బిల్లులు చెల్లించాలని, ప్రైవేటు పాల సేకరణను నియంత్రించి పాడి రైతులకు నష్టం జరగకుండా పాల ధరలను పెంచి మదర్ డైరీ సంస్థను కాపాడుకోవాలని అన్నారు. పాడి పశువులకు దాన 50!! సబ్సిడీపై ఇవ్వాలని గడ్డి కోసే యంత్రాలను 80 శాతం సబ్సిడీపై ఇవ్వాలన్నారు. పాడి పశువులకు, పాడి రైతులకు భీమా సౌకర్యం కల్పించి ఆ బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. భూమిలేని వారికి, వ్యవసాయ కార్మికులకు 90 శాతం సబ్సిడీపై పాడి పశువులను పంపిణీ చేయాలని అన్నారు. పాల రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి, పాల రైతు నాయకులు బి మహేందర్ రెడ్డి, కే శివరామిరెడ్డి, బండి నాగయ్య, సందిల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి




*మోత్కూరు, మే 2 ప్రభాతవార్త,*
లేబర్ కోడ్స్ అమలైతే కార్మికవర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతదని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకట నర్సు ఆవేదన వ్యక్తం చేశారు. మే డే వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పాటిమట్ల, పాలడుగు తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు . కార్మికుల సంఘటిత శక్తి వల్లే ఎనిమిది గంటల పనివిధానికి చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు .పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి, పెట్టుబడి దారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ, కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారానే తిప్పి కొట్టాలని అన్నారు. కార్మికులు తమ హక్కుల, చట్టాల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున కార్మికులు పోరాటలలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, కొంపల్లి గంగయ్య, పిట్టల చంద్రయ్య, దొండ నాగరాజు, బండి రవి, దడిపల్లి సైదులు, మెతుకు సాయిలు, నారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్, కురిమేటి సోమయ్య, దునుక సత్యనారాయణ, కొమ్ము మల్లయ్య, మెతుకు కృష్ణ, పాల్గొన్నారు.

# కుల గణన రాహుల్ గాంధీ ఆలోచన

*సూర్యాపేట టౌన్, మే 2, ప్రభాత వార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచి గా నిలిచిందని, ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో కులగణన పై ప్రకటన చేసిన తరువాతనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులగణన పై నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు కులగణన పై కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి అనుకూలంగా కేంద్రం స్పందించిన సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి నాయకులు , పార్లమెంటు లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు తెలంగాణ రాష్ట్రములో బిసి కులగణన చేసి 42!! రిజర్వేషన్ లపై అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కరీముల్లా బేగ్, మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, చిరివెళ్ల శబరి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చందా దాసు, బైరు శ్రీనివాస్, సాజిద్, పందిరి మల్లేశ్ , ఊట్కూరి దివ్య , గద్దల శిరీష, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# వర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



*భువనగిరి, మే 2 ప్రభాత వార్త*
: తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన రాజభవన్ కు వెళ్లి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు . అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కనకదుర్గమాత గుడి నిర్మాణంకు 1,50,000 విరాళం

*మోత్కూర్ మే 2 ప్రభాతవార్త*



మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో శ్రీ కనకదుర్గ మాత గుడి నిర్మాణం కొరకు పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు 1,50, 116 రూపాయలు విరాళంగా గ్రామస్తులకు, శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలోశ్రీ పేలపూడి సత్యనారాయణ చౌదరి, మాజీ సర్పంచ్ శ్రీ పేలపూడి మధు, మరియు దెండె యాదగిరి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కప్పె మల్లేష్, పర్వతం షణ్ముఖ చారి, బండ చిన్న లింగయ్య, ఒర్సు నాగులు, మల్లం రమేష్, ఎర్ర బాబు, తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబానికి చెందిన అర్చనకు వితంతు పెన్షన్ ఇప్పించగలరు



*రామన్నపేట, మే2 ప్రభాతవార్త*
మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన అప్పం అర్చన గత నాలుగు సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో జీవితం సాగిస్తుందని ఆమెకు వితంతు పెన్షన్ ఇప్పించగలరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ కోరారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి మాట్లాడారు. అర్చన భర్త చనిపోయి ఏండ్లు గడుస్తున్న పెన్షన్ మాత్రం రావడం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజల బాగోగులు తెలుసుకుంటుడంతో ఈ విషయం వారి వద్దకు చేరాలని ఉద్దేశంతో బాధిత కుటుంబాన్ని కలుసుకున్నట్లు రాపోలు నరసింహ తెలిపారు. ఇప్పటికైనా బాధిత కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ మండల బాధ్యులు మీర్జా ఫజల్ బేగ్, నాయకులు పున్నా వెంకటేశం, గోశిక చక్రపాణి, భతుల సత్యం, మూడుదుడ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు




# గ్రామీణ సమస్యల పరిష్కారానికి శ్రీకారం

**సమీక్ష సమావేశంలో రాజ్ గోపాల్ రెడ్డి**

<u>*మునుగోడు మే 02 ప్రభాత వార్త*</u>

నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు. శుక్రవారం తన అధ్యక్షతన అధికారిక క్యాంపు కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి, నల్గొండ జిల్లాల డిపిఓలు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల్లో మార్పు ఇక్కడి నుంచే మొదలవాలి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా, సరైన త్రాగునీరు అందించే విధంగా, పంచాయతీ సమస్యలు పరిష్కరించే దిశగా ఇక్కడి నుంచే మార్పు ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. “మనసా వాచా కర్మణా కమిట్మెంట్‌తో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలి,“ అని ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై హామీ:క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్యదర్శుల పని వేళలను ప్రాక్టికల్‌గా మార్చి, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం





5 గంటల వరకు విధులను నిర్వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. శుభ్రత, త్రాగునీరు ప్రాధాన్యత:గ్రామాలలో మురుగు కాలువల నిర్వహణ, చెత్త సేకరణ, తడి చెత్త - పొడి చెత్త వేరు చేసే విధానాలపై అసంతృప్తి వ్యక్తమయ్యింది. ఈ విషయాల్లో అలసత్వం చూపితే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. త్రాగునీటి సరఫరా, శానిటేషన్ వ్యవస్థలను మెరుగుపరిచేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - బెల్ట్ షాపుల మాదిరిగా ఉద్యమం:నియోజకవర్గ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలనకు కూడా బెల్ట్ షాపుల నిర్మూలన తరహాలో ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. మోడల్ గ్రామాల అభివృద్ధి:మునుగోడు నియోజకవర్గంలోని ఏడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. ఈ క్రింది విధంగా “స్వచ్ఛ మునుగోడు” స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టే నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా:ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిజమైన నిరుపేదలకే లబ్ధి అందేలా చూడాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ముందడుగు:ప్రతి గ్రామపంచాయతీ విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని, అందులో కనీసం 10!! ప్రాంతంలో చెట్లను నాటే విధంగా పర్యావరణ పరిరక్షణకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశం గ్రామీణాభివృద్ధికి ఒక దిశానిర్దేశకంగా నిలవనుంది. గ్రామాల్లో నివసించే ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవడమే ముఖ్యలక్ష్యమని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా పీపుల్స్ హాస్పిటల్ ఆవిర్భావ వేడుకలు

<u>*మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:*</u>

పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం మాల్‌లో ఘనంగా నిర్వహించారు. మాల్ పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకకు యాచారం సిఐ నందిశ్వర్‌రెడ్డి, ఎస్ఐ మధు, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, మర్రిగూడెం ఎస్ఐ యం.కృష్ణారెడ్డి, మాల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకకు హాజరయిన అతిథులను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ భాస్కర్, వినోద్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పీపుల్స్ హాస్పిటల్ మాల్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతగానో సేవలను అందిస్తూ ఇలాగే ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. హాస్పిటల్‌వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. అత్యాధునిక పరికరాలతో, నిపుణులైన వైద్యులచేత రోగులకు



సేవలు అందించడంలో ఈ హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తూ 24గంటల సేవలందిస్తూ మరింత అభివృద్ధిపథంలో సాగాలని పలువురు కోరారు. ఇట్టి కార్యక్రమానికి వచ్చిన అతిథులతో పీపుల్స్ హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## “క్రీడలను ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు

<u>*చింతపల్లి,2మే,ప్రభాతవార్త:*</u>

క్రీడా రంగాన్ని ప్రోత్స హించేందుకే వేసవి క్రీడా శిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్నట్లు కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి తెలిపారు. కుర్మేడు హైస్కూల్లో జిల్లా యువజన, క్రీడాశాఖ నల్లగొండ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిభిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ నెల రోజులు ఈ ఉచిత క్రీడా శిక్షణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చేవిదంగా వేసవి



క్రీడా శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిభిరాలలో అధిక సంఖ్యలో పాల్గొనేవిదంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు క్రీడలపట్ల ఆసక్తి కలిగించేవిదంగా క్రీడా మైదానాలవైపు ఆకర్షితులు అయ్యేలా ఈ వేసవి శిభిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6నుండి 8 వరకు, తిరిగి సాయంత్రం 5 నుంచి 7వరకు నిర్వహిస్తామని తెలిపారు. 12 సంవత్సరాలనుండి 20 సంవత్సరాలు కలిగిన క్రీడాకారులకు, విద్యార్థులకు ఉచితంగా కబడ్డీ ,వాలీబాల్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్వేత శ్రీశైలం, పిడి చంద్రయ్య, ఉపాధ్యాయులు వేణు, పాండు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కోలాట బృందానికి సామాగ్రి పంపిణీ

<u>*కొండమల్లేపల్లి,2మే,ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని కేశ్యతండా గ్రామపంచాయతీ జోగ్యతండాలో తెలంగాణ నృత్యకళ అయినటువంటి కోలాటంను మహిళాబృందం సాయంత్రం వేళలో నేర్చుకుంటున్నారు. కళలను ప్రోత్స హించే నేపథ్యంలో కోలాట బృందానికి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు సుమారు రూ. 20వేల విలువ చేసే చీరలను గతవారం అందజేశారు. అదే క్రమంలో తనవంతుగా కొల్‌ముంతల్ పహాడ్ మాజీ ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్‌లు మహిళా కోటాల బృందానికి రూ. 10వేల విలువచేసే స్టీల్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటాలతో



మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.

## శివన్నగూడ(చర్లగూడ) ప్రాజెక్టు పనులను పరిశీలించిన బడుగుల

<u>*మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:*</u>



శివన్నగూడ(చర్లగూడ) ప్రాజెక్టు పనులను మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గంలోని భూయములకు సాగునీరు అందించేందుకు అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం మాట్లాడుతూ నిర్మాణం చేపట్టే క్రమంలో ఎలాంటి నాసిరకం పనులు జరుగకుండా, అవకతవకలకు పాల్పడకుండా ఎప్పటికప్పుడు జిల్లా సంబందిత అధికారులు పర్యవేక్షణలో చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మారగోని రామన్న, అయోధ్య, గుడబోయిన సత్తయ్య, ఎల్లపల్లిశ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం.. అడవిలో అన్నదాత ఆగమాగం





<u>*మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:*</u>

విధుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం, అలసత్వం వహించడంతో వడగండ్ల వానకు అడవిలో అన్నదాత ఆగమాగం అయిన సంఘటన మర్రిగూడ మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యపు కొనుగోలు అమ్మకంలో భాగంగా అధికారులకు, రైతులకు మధ్య కొన్ని రోజులుగా సవాల్‌గా మారింది. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైతులనుండి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిణీ చేయాల్సిన నేపథ్యంలో అధికారుల విధుల నిర్లక్ష్యంలో భాగంగా వేల టన్నుల వరిధాన్యం నిలువ ఉండి పోయాయి, అకాల వర్షానికి వడగండ్ల వాన రైతులకు మరింత భయాంధోళన కలిగిస్తూ, ఆరుగాలం పండించిన వరి అమ్మకంపై రైతులు తీవ్ర ఆంధోళన చెందుతున్నారు. మర్రిగూడ మండలంలో ఎరుగండ్లపల్లి, శివన్నగూడ, కుదాభక్షపల్లి, మర్రిగూడ సెంటర్లలో వరిధాన్యపు రాశుల నిలువలను లారీల ద్వారా మిల్లర్లకు ట్రాన్స్‌పోర్ట్ చేయడంలో సంబందిత అధికారులు విఫలమయ్యారని ఆంధోళన చెందుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళ్లల్లో ఇప్పటలికే వేల రూపాయల విలువగల పట్టాలను దొంగలు తస్కరించారని, వీటిపై ఏమని అడగగా, తమకేమీ సంబంధం లేదని అదే అధికారులు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని రైతులు అంటున్నారు. కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు మర్రిగూడ మండల కేంద్రంలో అకాల వర్షంతో బిక్కుబిక్కుమంటూ జీవనం వెళ్లదీస్తున్నామని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం లారీలద్వారా వరి ధాన్యాన్ని ఇక్కడినుండి ట్రాన్స్‌పోర్టు చేసి కొంత మేరకు వూరట కలిగించాలని రైతులు జిల్లా ఉన్నతాధికారులను కోరకుంటున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

<u>*చండూరు రూరల్,2మే,ప్రభాతవార్త:*</u>

మండలంలోని గుండ్రపల్లి గ్రామంలఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన కురుపాటి భూపతయ్యకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చండూరు మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనే యులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, కాసాల పాండురంగారెడ్డి, భూతరాజు యాదయ్యాయ, తీగల చంద్రశేఖర్, గుండ్రపల్లి గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కురుపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలవర్తి శ్రీను, కురుపాటి పెద్ద భిక్షమయ్య, పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన జడ్పి విద్యార్థులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నార్కట్‌పల్లి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.మంచి ఫలితాలు సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా అభినందనలు తెలిపారు.100 శాతం ఫలితాలు సాధించిన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జడ్పి పాఠశాలకు చెందిన విద్యార్థిని 600కు 533 మార్కులు సాధించి పాఠశాల టాపర్ మరియు ప్రభుత్వ పాఠశాలలో మండల ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినిని శుక్రవారం ఆయన పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థిని మరియు ఆమె తండ్రిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవము, అత్యధిక అర్హతలిగిన ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వం కల్పించే వసతులతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు.

## జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా నడింపల్లి శ్రవణ్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2



భారతీయ జనత పార్టీ నల్లగొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా మండలానికి చెందిన నడింపల్లి శ్రవణ్ నియామితులయ్యారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి మరియు నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగిలయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న,బీజేపీ నార్కట్‌పల్లి మండల మాజీ అధ్యక్షుడు కొరివి శంకర్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.నడింపల్లి శ్రవణ్ నియామకం పట్ల మండల నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు ఎదుళ్ళ మధుసుధన్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మండల నాయకులతో కలిసి మధుసుధన్ రెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ముప్పై ఏండ్లు ఎన్నో ఇబ్బందికర పరిస్థితుల్లో కోమటిరెడ్డి వెన్నంటి ఉండి కుటుంబసభ్యునిగా మెలిగారని, అవసరమైన చోట అనువైన సలహాలను అందించారని అన్నారు. మధుసుధన్ రెడ్డి ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాని అన్నారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో వడ్డె భూపాల్ రెడ్డి,తదితర నాయకులు ఉన్నారు.



## నకిరేకల్ మండల టాపర్ గా రాపోలు శృతి

ప్రభాతవార్త నకిరేకల్ మే 2



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన రాపో లు ఉపేందర్ రేఖ దంపతుల కుమార్తె రాపోలు శృతి 600/ 551 నిలిచింది, నకిరేకల్ మండల టాపర్గా నిలిచింది, ఈ విజయానికి ప్రధాన కారణం టీచర్లు తల్లిదండ్రులేనని శృతి చెప్పింది, తమ కూతురు అత్యధిక మార్కులు సాధించడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు, శృతిని పలువురు విద్యార్థులు, బంధుమిత్రులు, అభినందించారు.

## దోతి మహోత్సవ వేడుకల్లో బాచుపలి

. ..ప్రభాతవార్త నకిరేకల్ మే 2



తనసోంత గ్రామం మంగళపల్లికి చెందిన,తన ఆత్మీయులు మాజీ వార్డు మెంబర్ గొడ్డేటి లక్ష్మీ క్రిష్ణ యాదవ్ ల కూమారుల దోతి మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బిజి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాచుపల్లి గంగాధర్ రావు, ఈకార్యక్రమంలో పాస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులుయాదవ్, గుడిపాటిపిచ్చయ్య ,కందికంటి లింగయ్య ,,కందికంటి రమేష్ ,,పూల శ్రీను ,పూల సుధాకర్ ,గుడిపాటి సతీష్, పున్నపురాజు శంకర్,గొడ్డేటి మల్లేష్ ,పున్నపురాజు ,సైదులుతోడేటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సైదులు మృతికి మల్లికార్జున్ రెడ్డి సంతాపం

కట్టంగూర్, మే 2, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా చార్జి గోగు బాల సైదులు మృతి చెందడంతో శుక్రవారం ఆయన పార్థవ దేహానికి జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో జాగృతి జిల్లా కన్వీనర్ బోనగిరి దేవేందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, జాగృతి నియోజకవర్గ ఇన్చార్జి టీజీ లింగం గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల రమేష్, కట్టంగూర్, యనమల ప్రవీణ్ పాల్గొన్నారు.

## ధాన్యం కేంద్రాల్లో రైతుల పాట్లు
## అకాల వర్షంతో తడిసిన ధాన్యం
## సరిపడా పట్టాలు లేక రైతుల ఇక్కట్లు



నాంపల్లి,2మే,ప్రభాతవార్త:

నాంపల్లి మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అంతా తడిసి ముద్దయింది. 2వేల క్వింటాళ్లవరకు ధాన్యం కాంటా వేసినా లారీల తీవ్ర కొరతతో మార్కెట్‌లోనే బస్తాలు నిలిచిపోయాయి. అకాల వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం నీటిపాలు చేయవలసివచ్చిందని రైతులు బెంబేలెత్తుతున్నారు. ధాన్యం కుప్పల్లో నీరు చేరింది. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా పట్టాలు లేక ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజులుగా ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలను తెప్పించాలని రైతులు కోరుతున్నారు.




## లిటిల్ సోల్జర్స్‌కు యంగ్ ఇండియా పురస్కారం

నకిరేకల్. మే 2. ప్రభాతవార్త




నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్ యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యంగ్ ఇండియా సేవా పురస్కార్ 2025 ని బీబీజుకీ !! శీతీ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా నాంపల్లి నెహ్రూ ఆడిటోరియం లో గురువారం రాత్రి అందుకున్నారు. గత 7 సం.లుగా చిన్నారుల వైద్యానికి సాయం, అనాథ ఆశ్రమాలకు చేయూత, రక్త దాతల ప్రోత్సాహం,నిరుపేదలకు బియ్యం, నిత్యావసరాలు అందించటం, నేత్ర దానం, అవయవ దానం ప్రోత్సాహ కార్యక్రమాలు, నిరుద్యోగులకు అండగా ఉచిత స్టడీ హాల్, పర్యావరణ కార్యక్రమాలు ఇలా మరెన్నో సేవలు అందిస్తున్నందుకు గాను ఈ అవార్డు వరించింది. ఈ అవార్డు రావటం చాలా సంతోషంగా ఉందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవలోనే చాలా సంతృప్తి ఉంటుందని, ఇంకా ఇలానే మరిన్ని సేవలు అందిస్తామని ఈ లిటిల్ సోల్జర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సీఐ ఏడుకొండలు, యంగ్ ఇండియా బ్లడ్ డోనర్ క్లబ్ చైర్మన్ బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకోవటంతో ఈ లిటిల్ సోల్జర్స్ కు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి

ప్రభాతవార్త కేతేపల్లి మే 2



మండలం కొండకింది గూడెం గ్రామానికి చెందిన పెరిక ప్రభాకర్ కుమార్తె వివాహా నికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ లక్ష్మీ దంపతులు, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కేతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బొబ్బిలి సురేష్, కొండెక్కింది గూడెం మాజీ సర్పంచ్ ,వేణు మాధవరెడ్డి, జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన దైద



...ప్రభాతవార్త కేతేపల్లి మే 2

కొండ కింది గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్ కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరును ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, వారితోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, వారితోపాటు వంటపాక యాదగిరి, చెనగోని రాజశేఖర్ గౌడ్, నల్గొండ మహేష్, వంటపాక సతీష్, నక్షత్, నకిరే కంటి మధు , వివాహ మహోత్సవంలో తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

*నల్గొండ .ప్రభాతవార్త .మే 02*



ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న వినినిగి ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.నల్లగొండ జిల్లాలో మొత్తం 2087 మంది పరీక్షకు హాజరు కానున్నారని వీరికి జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# 2025 ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. మే 2*




నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్ష పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పరీక్షకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 2087 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. 7 పరీక్ష కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీటి పరీక్ష రాసే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే చూసుకోవాలని కోరారు నీట్ 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు ఉదయం 11 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఉన్నప్పటికీ బయోమెట్రిక్ అటెండెన్స్,తనిఖిని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 11 కే చేరుకోవాలని, మధ్యాహ్నం1.30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలన్నింటిని తు.చ తప్పకుండా పాటించాలని, ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి , అలాగే 4 !! 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలని తెలిపారు.గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదాకళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని చెప్పారు. ముఖ్యంగా ఆభరణాలు, భారీ దుస్తులు, బూట్లు ధరించి పరీక్ష కేంద్రం లోకి రాకూడదని, పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని,అలాగే జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్, బ్లూటూత్ , వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్ ,పెన్ ,స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు అనుమతించడం జరగదని తెలిపారు. పెన్ను కూడా పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుందన్నారు . నీట్ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఇదివరకే జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సమావేశంలో విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామని ,అలాగే సీసీటీవీల ఏర్పాటు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాల మూసివేత, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163వ సెక్షన్ విధింపు, తాగునీరు, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ పాకెట్ల ఏర్పాటు వంటి వాటిపై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఈ మీడియా సమావేశానికి హాజరయ్యారు.

## నల్లగొండ వార్త

# సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*పెద్ద అడిశర్లపల్లి, 02 మే ప్రభాతవార*



:పదవ తరగతిలో తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలిగిరి ఆధ్వర్యంలో ఆల్ ది బెస్ట్ ప్రోగ్రాం, బహుమతులను అందజేశారు, శుక్రవారం నాడు గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భూతం స్పందన 484/600, బండారి శివాని 484/600, కుంటి గొర్ల స్పందన 483/600 మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అదేవిధంగా గుడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 14 సంవత్సరాలు తర్వాత పదవ తరగతిలో 100!! ఉత్తీర్ణత సాధించడానికి కారకులైనటువంటి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి సన్మానించారు, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వేసవి సెలవుల్లో శిక్షణ కోసం ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్ చేతుల మీద ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సి ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, చాట్ల వెంకటయ్య, స్వప్న, కరుణ, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, ఎర్ర యాదగిరి, శ్యామ్, రాంబాబు, ఈశ్వర్, బక్కమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు రాష్ట్రంలోని 28 జిల్లాలలో ఎంపిక చేసిన 28 పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం.**

*నల్గొండ . ప్రతినిధి. మే 2 ప్రభాతవా*



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జాబితాలో ఎవరైనా అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్1, లిస్ట్2 , లిస్ట్3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు పైలెట్ మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని తెలిపారు. ప్రతి మండలానికి రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, స్థానిక తహసిల్దారును ఒక బృందంలో, మరో తహసిల్దారును ఇంకొక బృందంలో ఏర్పాటు చేయాలని ,మొత్తం ఒక గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి ముందుగానే గ్రామంలో దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని, గ్రామాలను సందర్శించే సమయంలో సంబంధిత గ్రామ రికార్డులన్నింటిని బృందాలు వెంట తీసుకువెళ్లాలని, అలాగే హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి అవగాహన సదస్సులలో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల అరవై వేల మంది రైతులు, ప్రజలు పాల్గొన్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్ లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. ఈనెల 4న నిర్వహించనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. నీట్ పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల పరిధిలో జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని,జిల్లా యంత్రాంగం వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని నీట్ పరీక్ష సజావుగా నిర్వహించాలని చెప్పారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్,హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్ , లా!! ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొనగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్ పి శరత్ చంద్ర పవార్,ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్,అదనపు ఎస్పీ రమేష్,నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,నీట్ నోడల్ అధికారి శ్రీనివాసులు,హాజరయ్యారు.

# ఇరువైపులా పొదలు.. రాకపోకలకు ఇబ్బందులు!!

**రాత్రివేళలో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక.. తరచూ ప్రమాదాలు**

చిట్యాల రూరల్, మే, ప్రభాతవార్త :పల్లెలకు అనుసంధానంగా ఉన్న బీటీ, మట్టి రహదారులు, పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలు, కంపచెట్లు పెరిగి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులకు ఇరువైపులా వలుచోట్ల ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. పెరిగిన మొక్కలు రహదారిపైకి



వచ్చాయి. ఒకైపు మూలమలుపులు, మరో వైపు ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, కంప చెట్లు దట్టంగా పెరగడంతో రాత్రి వేళల్లో దారి, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ఈరోడ్లపై ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఈ మార్గాల్లో విద్యార్థులు, రైతులు, ప్రజలు వివిధ పనుల కోసం నిత్యం వందలాది మంది మునుగోడు, చిట్యాల, చౌటుప్పల్ మండలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఈ కారణంగా చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి



సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు దృష్టిసారించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద భరితంగా పెరిగిపోతున్న ముళ్లపొదలు, కంపచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులు, పొలాల మార్గాల్లోనూ పెరిగిన కంపచెట్లు..ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ రహదారులే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో పొలాలు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోవడంతో ఆయా



మార్గాల్లో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉపాధి హామీ పథకం ద్వారా వాటిని తొలగించి మార్గం సుగమం చేయాలని రైతులు కోరుతున్నారు

.మండలంలో మచ్చుకు కొన్ని...!!

చిన్నకాపర్తి నుంచి ఇప్పర్తి వయా బోయగుబ్బ, మొగిలిదొరి వెళ్లే రోడ్డుపై పలు మలుపులు వద్ద కంపచెట్ల కొమ్మలు రోడ్డును కమ్మేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.!!

వెలిమినేడు నుండి పేరేపల్లి వయా బొంగోనిచెర్వు చోట్ల రోడ్డును కంపచెట్లు పెరిగిపోవడంతో ప్రమాదకరంగా మారాయి.!!

చిన్నకాపర్తి నుంచి ఉరుమడ్ల, పిట్టంపల్లి రహదారిపై పలుచోట్ల మూల మలుపుల వద్ద కంపచెట్లు, మొక్కలు రోడ్డును కమ్మేశాయి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.!!

నేరడ నుంచి ఎలికట్టె, ఉరుమడ్లకు వెళ్లే తారు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. !!

ఏపూర్ పేరేపల్లి, బొంగోనిచెర్వు పిట్టంపల్లి రహదారుల మధ్య ఇదే పరిస్థితిముళ్లపొదలు తొలగించి.. ప్రమాదాలు నివారించాలి!!



**రుద్రారపు లక్ష్మణ్, వాహనదారుడు, చిన్నకాపర్తి**

చిన్నకాపర్తి నుంచి ఇప్పర్తి వరకు, ఉరుమడ్ల, పిట్టంపల్లి వెళ్లే రహదారులకు ఇరువైపులా మూల మలుపుల వద్ద ముళ్లపొదలు, కంపచెట్లు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. దీంతో రాత్రివేళలో దారితో పాటు, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించాలి. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.

# చదువుతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2

విద్యార్థులు చదువుతోనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, అందుకు విద్యార్థి దశనుండే బాగా కష్టపడి మంచి ఫలితాలను సాధించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన నార్కట్‌పల్లి లోని పి. వి. ఆర్ చేతన పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ "మీ భవిష్యత్ కొరకు నిరంతరం శ్రమించే తల్లిదండ్రులు మరియు మీ గురువుల వలన ఇట్టి అద్భుతమైన విజయాలను సాధించారు ఇలాగే ముందు ముందు గొప్ప



విజయాలను సాధించి తల్లి దండ్రులకు, గురువులకు, మరియు చదివిన విద్యాలయానికి గొప్ప పేరు, ప్రతిష్టలు సంపాదించి పెట్టి మీరు ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి గొప్ప సేవ చేయాలనీ " తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో పి. వి. ఆర్ చేతనపాఠశాలకు చెందిన ఆకవరం.ధీరజ్ 574,నాగోజు కీర్తి 559 మరియు ప్రతి ముగ్గురిలో ఒక్కరు 500లకు పై గా మార్కులు సాధించిన విద్యార్థులు అందరికి జ్ఞాపికను అందచేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా॥పుచ్చాకాయల వెంకట్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ ప్రాంతంలోనే అత్యధిక మార్కులు సాధించినందులకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. డైరెక్ట్ పుచ్చాకాయల సునీత మాట్లాడుతూ ముందుముందు ఇలాంటి ఫలితాలనే సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాలపాపి రెడ్డి,ట్రస్మా రాష్ట్ర నాయకులు శంభు లింగా రెడ్డి,ఎం పి టి సి ఫోరం మాజీ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు కుంభం రఘుపతి రెడ్డి, ఉమా రాజ్, జ్యోతి, కాంగ్రెస్ నాయకులు, మాదాసునర్సింహా, విద్యార్థులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా యాదగిరీషుని జయంతోత్సవాలు

**-ఎండాకాలం దృష్ట్యా భక్తులకు సౌకర్యాలు**
**-యాదగిరిగుట్ట దేవస్థానం నూతన ఈవో వెంకట్రావు**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం, అనుబంధ ఆలయమైన పాతగుట్ట, దబ్బగుంట పల్లిలోని యోగానంద లక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయాల్లో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న శ్రీస్వామి వారి జయంతోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం నూతన కార్యనిర్వహ ణాధికారి ఎస్. వెంకట్రావు పేర్కొన్నారు. శుక్రవారం దేవస్థానం ఆవరణంలోని ఈవో ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... ఈ జయంతి ఉత్సవాలలో స్వామి వారి భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని చలువ పందిరిలో ఏర్పాటుతో పాటు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారిని దర్శించుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సన్మానం



చండూరు,2మే,ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం శుక్రవారం మునుగోడులోగల క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, ఉప్పరబోయిన నరసింహ,బొమ్మరబోయిన మంగమ్మ,కుంభం చెన్నారెడ్డి,మోదుగు బాల్‌రెడ్డి,తలారి నరసింహ,లోడే రవిగౌడ్,మెగావత్ బిచ్చనాయక్,కర్నాటి నారాయణ, ఇడికకుడ దామోదర్,తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2

ఈనెల 20న సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న ఆశా వర్కర్లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్‌కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసి, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటికి అమలుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుంది. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేయాలని చూస్తుంది. ఆశా వర్కర్లకు నేటికి కనీస వేతనం నిర్ణయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. కాబట్టి తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయల అమలు చేయాలని, ప్రతి ఒక్క కార్మికుడు ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాగలక్ష్మి,ఆల్లె కరుణ, సిహెచ్ భాగ్య, ఆదిమల్ల పద్మ,చిక్కులపద్మ,మంగమ్మ,నరసమ్మ,వెంకటమ్మ, పాల్గొన్నారు

# మధుసుధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిగత సహాయకులుగా సేవలందించిన ఎదుళ్ళ మధుసుధన్ రెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో పాల్గొని వారి దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు చెర్వుగట్టు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతగానికి కృష్ణ సీనియర్ నాయకులు గడుసు శశిధర్ రెడ్డితో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సభాస్థలి పరిశీలన

మిర్యాలగూడ. మే 2 ప్రభాతవార్త:



మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 4న సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తీసుకువెళ్లే ప్రోగ్రాం నిర్వహించే ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ ను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఆర్



బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో సౌండ్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతిక కార్యక్రమం మ్యూజికల్ నైట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళు ఎందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు సికిందర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## రైతు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఇంచార్జి ఏడిఏ సైదానాయక్

మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త



భూములను సాగు చేస్తున్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరూభూమి నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి, ఇంచార్జి ఏడిఏ దీరావత్ సైదానాయక్ అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ హైద్రాబాద్‌వారి సౌజన్యంతో శుక్రవారం స్థానిక రైతువేదికలో దృశ్యమాధ్యమం ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు నమోదుతో పాటు ముంగిట్లోకి వ్యవసాయ శాస్త్రవేత్తల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలుపొందతలచిన ప్రతి రైతు తమ అదార్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఫోన్ నెంబర్ తీసుకొని సంబంధితవ్యవసాయ విస్తరణాధికారుల వద్ద ఉచితంగా రైతు నమోదు చేసుకోవాలన్నారు. దీనితో వ్యవసాయ భూమిఉన్న ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు నమోదు చేసుకున్నరైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ అధారిత పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయాధికారులు శివరాం, రుషింద్రమణి, గుర్రం సరిత, కిశోర్‌నాయక్, అయా మండలాల వ్యవసాయ విస్తరణాధికారులు షఫీ, అజ్మీరా సైదులునాయక్, హిమబిందు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి 17 వర్ధంతి సభను జయప్రదం చేయండి

ససూర్యాపేట టౌన్, మే 2, ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు, శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ తెలిపారు . శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1922 మార్చి 15న తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో జన్మించిన బి ఎన్ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ పోరాటం చేశారని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఆరుగురు అగ్ర నాయకుల్లో బీఎన్ ఒకరని ఉన్నారు. ఆరంభం నుండి చివరి వరకు ఆయుధాన్ని చేతబట్టి సాయిధ పోరాటం నడిపిన అలుపెరగని దిశాలి కామ్రేడ్ బి ఎన్ అని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకొని చట్టసభలకు పంపించారని అగ్రకులంలో పుట్టినప్పటికీ నిమ్న కులాల వారు పల్లకి మోసే బోయిలుగా ఉండరాదని రాజ్యాధికారం చేపట్టాలని సామాజిక న్యాయం



పేరుతో అన్ని కులాలను వర్గాలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత బీఎన్ది అని అన్నారు. బి ఎన్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డు ప్రధానం చేసి సత్కరించిందని, ఉత్తమ ప్రజానాయకుడు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నల్లగొండ జిల్లాకు రావడానికి రాజీ లేని పోరాటం నిర్వహించారని తెలిపారు. సూర్యాపేటలోని ఎల్ఐసి ఆఫీస్ రోడ్డులో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద ఈనెల 9న 17వ వర్ధంతి కార్యక్రమాన్ని భీమిరెడ్డి అభిమానులు అనుచరులు, సహచరులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు నక్క శ్రీనివాస్ ఏపూరి సోమన్న, మురపాక ఉగ్రయ్య ,లింగంపల్లి ఓంకార్, ఎల్ పంచాయతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు ఆంధ్ర ధాన్యం లారీల పట్టివేత

మిర్యాలగూడ. మే 2 ప్రభాతవార్త

ఆంధ్ర నుంచి మిర్యాలగూడ కి ధాన్యం తరలిస్తున్న ఆరు లారీ లను గురువారం రాత్రి వాడపల్లి పోలీసులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వాడపల్లి చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన క్యాంపు సిబ్బంది గురువారం 5 లారీలు శుక్రవారం తెల్ల వారు జామున మరొకటి పట్టుకున్నారు. ఒక్కో లారీలో 300క్వింటాల ధాన్యం ఉందని ఏపీ లోని నర్స రావుపేట, ప్రకాశం, ఒంగోలు జిల్లా ల నుంచి తెలంగాణ కి ధాన్యం తరలిస్తున్నారని ఎస్సై తెలిపారు. గతంలో ఏపీ లారీలను గుర్తిస్తే అడ్డగించి తిప్పి పంపే వారు. ధాన్యం దిగుమతి అధికారులు కఠినంగా వ్యవహర్నిచే వారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల లారీలు పట్టు బడితే కేసులు నమోదు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీ లో ధాన్యనికి గిట్టుబాటు ధర లేక పోవడంతో మధ్య దళారుల సాయంతో ధాన్యం సేకరించి మిర్యాలగూడ మిల్లర్ల కు క్వింట రూ. 1500లకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి ధాన్యం వస్తుండటం తో మిల్లర్లు ధాన్యం ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. డ్రైవర్ల ను అదుపులోకి తీసుకున్న పోలీస్ లు ధాన్యం ఎక్కడ నుంచి ఏప మిల్లర్లకు తరలిస్తున్నది విచారిస్తున్నారు.






## సిఎం సహాయనిధి పేదలకు ఎంతో మేలు

### -పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త



సిఎం సహాయ నిధి నిరు పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయంఉపేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన దానమ్మ, పగిళ్ల నాగమణి, జానపాటి రేవతిలకు చెక్కులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అదేశానుసారం సీనియర్‌నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, నాయకులు నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గార్లపాటి రమేష్‌రెడ్డి, బంటు రామచంద్ర, నక్క నగేష్, వనం సుదర్శన్, వార్డు సభ్యులు యాదగిరి, వెంకన్న, చంద్రమౌళి, రామస్వామి, అంజనేయులు, ఎడ్ల సురేష్, కారంపూడి రవి, దుండిగల రామకృష్ణ, వస్కుల శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మిక మహిళలను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

### తెలంగాణ గీత పనివారాల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం

.. సూర్యాపేట టౌన్, మే 2, ప్రభాతవార్త:



నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ తాళ్ళ రాంపూర్ గ్రామంలో గీత కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలను శ్రీరామనవమి రోజున గుడిలోకి రాకుండా సాంఘిక బహిష్కరించిన గ్రామ అభివృద్ధి కమిటీల పై చర్యలు తీసుకోవాలని గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో జరిగిన గీత పనివారల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణ చేసిన మహిళల కుటుంబాలకు చెందిన 100కు పైగా ఈతవ్నన చెట్లను తగలబెట్టారని మండిపడ్డారు. ఆర్థికంగా నష్టపోయిన వారిని గుర్తించి తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధి కమిటీ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జరిగిన సంఘటనలపై గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తక్షణ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గీత పనివారల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అనంతుల జానయ్య, మహిళా సంఘం నాయకురాలు దేశగాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కల్మలచెరువులో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



*గరిడేపల్లి, మే 2, ప్రభాతవార్త :*

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన బీటీ రోడ్డు పనులను మండలం లోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకయ్య ప్రారంభించారు. కల్మల చెరువు నుంచి చేవ్వారిగూడెం మీదుగా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం వరకు బీటీ రోడ్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారి పనులు గ్రామ ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇది గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని, రోడ్ పనులు ప్రారంభమైనందుకు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ రహదారి ప్రారంభం కావడం పట్ల మంత్రి ఉత్తమ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల యోహాను, మాజీ జడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణ రెడ్డి, ముత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ నట్టే విజయ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు రమ్య అనిల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రవీందర్ రెడ్డి, నట్టే శ్రీదేవి, నర్సింహారావు, నర్సయ్య, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి రెడ్డి, భిక్షపతి, ఖమ్మం సైదిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, బొల్లగాని నాగేష్, మాధవ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, గిరి, బాబా, రాములు, రవి, జనార్ధన్ చారి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీగోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి నిర్వాహక కమిటి



*హుజూర్‌నగర్‌టౌన్ మే 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మఠంపల్లి రోడ్డులోగల శ్రీగోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్వాహక కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయం అధ్యక్షుడిగా దేవరం అమృతారెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మన సుజాత నాగేశ్వరరావు,జక్కుల మల్లయ్య,తేలుకుంట్ల వెంకటేశ్వర్లులు అలాగేప్రధాన కార్యదర్శులుగా దేవరం మల్లీశ్వరి శ్రీనివాసరెడ్డి,గుండా శ్రీనివాస్,బెల్లంకొండ శ్రీనివాస్, చిట్టిప్రోలు నాగేశ్వరరావు,కోశాధికారిగా చిల్లంచర్ల ఆనంద్‌కుమార్,కార్యవర్గ సభ్యులుగా పచ్చిపాల మల్లికార్జున్‌రావులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ పాలకవర్గం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చే స్తామని తెలిపారు.

# పేదల సంక్షేమమే టిడిపి లక్ష్యం



*గరిడేపల్లి,మే 2, ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని గరిడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్ అన్నారు.శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత కార్డులను పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన లభిస్తోందని,ఇతర పార్టీలోని నాయకులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారని తెలిపారు. త్వరలో వార్డు స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ పునర్నిర్మాణం చేస్తామని అన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జాల నాగేశ్వరరావు,బండ్ల ప్రభాకర్,బండ్ల ప్రమీల,గంధం నారాయణ,గంధం అలివేలి,కొప్పెర సుబ్బయ్య,కొప్పెర సైదమ్మ ,ఎల్లబోయిన వీరబాబు,కీసరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా ఎర్రజెండా



*గరిడేపల్లి, మే 2, ప్రభాతవార్త :*

ఓట్ల కోసమే కాకుండా ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలిచేది సిపిఐ పార్టీయేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామంలో జరిగిన సిపిఐ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, కమ్యూనిస్టు పార్టీ నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆయన ఆవిష్కరించారు. గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, బందు రామయ్య, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, ధైద ఏసుపాదం, కర్నె సైదిరెడ్డి, కీసర గోపయ్య, పోకల ఆంజనేయులు, నందిపాటి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతపై గానుగబండలో అవగాహన



*గరిడేపల్లి, మే 2, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో శుక్రవారం ఆరోగ్య భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించుకోవచ్చని సూచించారు.నానుగబండ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ విహెచ్‌ఎస్‌ఎన్‌డి కార్యక్రమంలో పిల్లల ఎత్తులు, బరువులు కొలిచారు. బరువు తక్కువగా ఉన్న లేదా రక్తహీనతతో బాధపడుతున్న వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్ అందిస్తామని అధికారులు తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లు పిల్లలకు టేక్ హోం రేషన్ (టిహెచ్‌ఆర్) ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ, పంచాయతీ కార్యదర్శి కన్నెగంటి మహేష్, ఏఎన్‌ఎం శాంత, రాము, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

*నేరేడుచర్ల మే 2 ప్రభాతవార్త*

పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి మహేష్ బాబుకు శుక్రవారం దాతల సహకారంతో 34 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, మహేష్ బాబు తల్లిదండ్రుల సైదులు ప్రమీల గత కొంతకాలం క్రితం మృతి చెందగా అనాథ అయిన మహేష్ బాబుకి గ్రామంలోని జీడిమెట్ల రవి ,భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరచి విద్య అవసరాల కోసం 34 వేల రూపాయలను దాతల నుంచి సేకరించి పెద్దల సమక్షంలో అందజేశారు.మహేష్ బాబు గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్‌లో 447/470 మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు ఈ కార్యక్రమంలో నందమూరి బాబురావు, వల్లంశెట్ల మట్టపల్లి రావు , ఇంజమూరి వెంకటయ్య , సిద్ధపంగ సైదులు , పెండెం హరిబాబు , అల్వాల శ్రీధర్ , సిద్ధపంగా సైదులు , కోడి పవన్ , వెంకట నర్సు , ఏసు , రాహుల్ , పొలం చెట్ల భుజంగరావు , నందమూరి నరసింహారావు , పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# వడదెబ్బపై అవగాహన



*గరిడేపల్లి, మే 2, ప్రభాతవార్త*

:వేసవి తీవ్రత నేపథ్యంలో శుక్రవారం గరిడేపల్లి మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగం, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు వివరించారు. వేసవిలో ప్రజలు ఎండలో ఎక్కువగా తిరగకూడదని, ఉదయం 10 గంటల తర్వాత నుండి సాయంత్రం 4 గంటల వరకూ గడచే వేడికాలంలో బయటకు వెళ్లడం తప్పనిసరిగా ఉంటేనే వెళ్లాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండలో వెళ్లే సమయంలో గొడుగు, టోపీ లేదా తడిపిన రుమాలు ఉపయోగించాలన్నారు. అలాగే రోజంతా తగినన్ని ద్రవ పదార్థాలు తీసుకోవాలని, నీటితోపాటు మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని తెలిపారు. కూల్ డ్రింకులు, మద్యం వంటివి తాగరాదని హెచ్చరించారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్, ఎల్‌టి ఉపేందర్, ఏఎన్‌ఎం లు కవిత, అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పట్టణ సిపిఐ కార్యవర్గం ఎన్నిక

*నేరేడుచర్ల మే 2 ప్రభాతవార్త*





నేరేడుచర్ల మండల పట్టణ కార్యదర్శులుగా కత్తి శ్రీనివాసరెడ్డి యల్లబోయిన సింహాద్రిని ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు తెలిపారు శుక్రవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు నేరేడుచర్ల మండలంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మండల, పట్టణ కమిటీ బాధ్యులు సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా సమస్యల పరిష్కారం చేసి ప్రజలకు... ప్రభుత్వానికి మధ్య వారదుల్లాగా నిలవాలని ఆయన సూచించారు. అనర్హులకు ఇచ్చిన తెల్ల రేషన్ కార్డులను తొలగించి అర్హులకు అందే విధంగా కృషి చేయాలని కోరారు

# పది ఫలితాల కరపత్రాలతో ప్రచారం

*నేరేడుచర్లమే 2 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన కరపత్రాలతో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ప్రచారం చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అత్యుత్తమమైన బోధనతో పాటు అన్నీ సౌకర్యాలు ఉన్నాయని తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలనికోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, రావిరాల శౌరి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు

## ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి





తుర్కపల్లి, మే 2 (ప్రభాతవార్త)
స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండలం వడ్డెర సంఘం నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 4 వ తేదీన ఆలేరు పట్టణ కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెపు మహేందర్, ఒర్సు భిక్షపతి, దండ్ల పెంటయ్య, విగ్రహ దాత ఇరగదీడ్ల వెంకటేష్, గొల్లెన శీను, ఏత్తరి గణేష్, పల్లపు నర్సింలు, లక్ష్మయ్య, దండ్ల శీను, పల్లపు రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్



తుర్కపల్లి, మే 2 (ప్రభాత వార్త)
తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ దేశ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం సేకరణ రిజిస్టర్ ను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యమును త్వరితగతిన లారీలతో గోదాములకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య, కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

## వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఆలేరు మే 2 (ప్రభాతవార్త)
వేసవిలో నిర్వహించే ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఐ రజినీకర్, ఇంచార్జ్ ఎస్ ఐ ఉపేందర్ రెడ్డి లు అన్నారు. ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వాలీబాల్ వేసవి క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని ఎస్ ఐ ప్రారంభించారు. క్రీడాకారులతో కాసేపు వాలీ బాల్ ప్రాక్టీస్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ ప్రభావాల దృశ్య గత కొన్ని సంవత్స రాలుగా క్రీడలు మరుగున పడిపో తున్నాయని, క్రీడల తో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని, అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడల అధికారి ధనుంజయ్, ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజ్, పి ఈ టీ మధు సుధన్, దయాకర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల్ టాపర్స్ ను సత్కరించిన కరస్పాండెంట్



రాజాపేట, మే 2 (ప్రభాతవార్త)
ఎస్ఎస్సి పరీక్షల్లో రాజపేట మండల టాపర్స్ జాబితాలో చోటు దక్కించుకున్న మాంటిసోరి స్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ దశరథ గౌడ్ సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం మాంటిస్సోరి స్కూల్ పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల్ టాపర్స్ జాబితాలో మూడవ స్థానంలో నిలిచిన పెంట శృతి ఐదవ స్థానాన్ని దక్కించుకున్న ఉప్పల మనస్విని లను చేనేత శాలువతో సత్కరించారు. పాఠశాలకు, చదువు నేర్పిన గురువులకు, కన్నతల్లిదండ్రులకు, యాజమాన్య0 గర్వపడేలా, ఆనందించేలా ఇద్దరు విద్యార్థులైన మండల టాపర్స్ తోపాటు మిగతా 22 మంది కూడా సత్ఫలితాలు సాధించారని కితాబిచ్చారు. మాంటిసోరి స్కూల్ ఎస్ఎస్సి ఫలితాలు ప్రతి సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలతో నూరు శాతం సాధించడం సంతోషంగా ఉందని దశరథ అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలంటూ కలెక్టర్ కు ఆహ్వానం

రాజాపేట, మే 2, (ప్రభాతవార్త)



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో ఈనెల 6వ, తేదీన నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మొదటగా చేనేత శాలువాతో సత్కరించి కార్యక్రమానికి రావాలని కోరిన వారిలో కరాటే బాలు (నీరటి బాల నరసయ్య), నక్క మల్లయ్య, గొరైమల్లేష్, ఇంజమహేష్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సెంట్రల్ టీం



తుర్కపల్లి, మే 2 (ప్రభాతవార్త)
తుర్కపల్లి మండలం మాదాపురం, గోపాలపురం గ్రామాల్లో 2023 24 ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ డిపార్ట్మెంట్ సీనియర్ సైంటిస్ట్ టి .మాధవ్, బృందం పరిశీలించారు. కొండలు, గుట్టల ప్రాంతాల్లో చేపట్టిన కంటూరు కందకాలు, నీటి నిలువ కందకాల పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రౌండ్ వాటర్ పెరుగుదల రిపోర్టును కేంద్ర జల సంఘమునకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, వాటర్ షెడ్ పిఓ వినాయత్ ఆలీ, ఏ పీ ఓ లింగంపల్లి నరసయ్య, ఈసీ సింగమల్ల యశోద, టి ఏ లు చంద్రశేఖర్, జ్యోతి ,భాస్కర్ నాయక్, ఎఫ్ఎస్ లు వెంకటేష్, బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్, రామచంద్రం, పాల్గొ న్నారు

## టాస్క్ కమిటీల ఏర్పాటు

రాజాపేట మే 2 (ప్రభాతవార్త)
సింగారం గ్రామపంచాయతీ ఆవరణలో తాజా మాజీ సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వయోవృద్ధుల సమావేశం లో, టాస్క్ గ్రామ కమిటీ ఏర్పాటు చేసారు. సంక్షేమ చట్టం 2007, నియమావళి 2011 గురించి టాస్క్ బాధ్యులు రాపోలు రామచంద్ర రెడ్డి, బల్ల దామోదర్ వివరించారు. ఫ్లెక్సీ, కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో బాలిరెడ్డి, సత్తయ్య, యాదగిరి, నర్సింలు, చంద్రారెడ్డి బాలయ్య, నర్సయ్య ,ఎ. జాల గ్రామ పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమం లో, మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి, నర్సింగ్ భాస్కింగ్, పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## మూడు రోజులుగా వెలగని వీధిలైట్లు....

### దొంగల భయంతో ఆందోళనలో కాలనీవాసులు



ఆలేరు మే 2 (ప్రభాతవార్త)
పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గత మూడు రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ, వార్డు బహదూర్ పేట కృష్ణారెడ్డి కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతూ భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు చెబుతున్నారు. ఇటీవల ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో మూడు ఇండ్లలో దొంగతనాలు జరగగా ఆలేరు మెయిన్ రోడ్డు లో బంగారం దుకాణంలో కూడా చోరీ జరిగింది. దీంతో వీధిలైట్లు వెలగని 6వ, వార్డు బహదూర్ పేట కృష్ణారెడ్డి కాలనీ వాసులు తమ ఇబ్బందులను మీడియాకు తెలియజేసి పరిష్కారం కోరుతున్నారు. ఎలాంటి కష్టాలు, నష్టాలు జరగకముందే అధికారులు వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## భక్తిశ్రద్ధలతో విగ్రహాల పున: ప్రతిష్ట



రాజాపేట, మే 2 (ప్రభాతవార్త)
నర్సాపురం గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ గణపతి సహిత వీరాంజనేయ స్వామి విగ్రహాల పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాల మధ్య ఈ ఉత్సవం జరిగింది. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణం, అఖండ దీక్షాస్థాపన, దీక్షాధారణ, జపాలు జరిగాయి. వాస్తు మండలం, క్షేత్రపాలక, నవగ్రహ, యోగిని మాతృక సర్వతోభద్ర మండలా వాహనం, కలశ స్థాపన,అగ్ని ప్రతిష్ఠ, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకముతో శ్రీ స్వామివారికి జలాధివాసంలో పురుష సూక్తి, శ్రీ సూక్తి, మాన్య సూక్త నవగ్రహ మూలమంత్ర హవనములు ప్రదోషకాల పూజ, మంగళ హారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం చండీ హోమం నిర్వహించారు. ఉదయం 10:12 నిమిషములకు యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు అశేష భక్త సందోహం జయ జయ ధ్వానాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు మహదాశీర్వచనము అందజేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం పురస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ పరిసరవాతావరణం విద్యుత్ దీపాలు, పూలమాలలు, పచ్చని తోరణాలతో అలంకరించారు. ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేశారు.



## గ్రామీణ ప్రాంత విద్యార్థులు వేసవి స్పోర్ట్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి. మే 2 ప్రభాతవార్త.*

_ పరిధిలోనివెంపటి గ్రామంలోస్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల శిక్షణ శిబిరాన్ని విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ అన్నారుశుక్రవారం వెంపటి గ్రామంలో కబడ్డీ క్రీడాకారుడు శిక్షణ శిబిరం డైరెక్టర్ చిటిపాక మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని స్థానికులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలకు, ఉద్యోగాలకు నిలయమైన వెంపటి గ్రామంలో జిల్లాలోనే ఏ గ్రామంలో నిర్వహించనీ విధంగా మన గ్రామంలో పేద విద్యార్థులకు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ చిటుపాక మహేష్ మాట్లాడుతూ...పిల్లలకు వేసవి శిక్షణ శిబిరంలో ఖో ఖో,వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, క్రీడలలో శిక్షణ ఇస్తారనీ అన్నారు. ఉదయం



6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా, క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

## మేడే కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య డిమాండ్

*.తిరుమలగిరి మే 2 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వర్గ ప్రయోజనాలను నష్టపెట్టే నల్ల చట్టాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడం లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే వారోత్సవల సందర్భంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడెం లింగయ్య పాల్గొనీ. మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాయడం కోసం ప్రయత్నం చేస్తూ ఉందని వారు ఆవేదన వ్యక్తం పరిచారు. వాటితోపాటు నిత్య ఆవసరవ సరుకులు, పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ను విపరీతంగా ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతా ఉంది ఒకపక్క కార్మికులను రైతాంగాన్ని మోసం చేస్తూ, అంబానీ ఆధానీ లకు ఊడిగం చేస్తా ఉన్నదనీ వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉన్నది అనేక రంగాల కార్మికులు ఈ మేడే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ, మే డే స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



మే 20వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉంటుందని, ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెలిశాల సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి చిత్తలూరు సోమయ్య, కదారి లింగయ్య, దుప్పటి రాములు, పల్లె కొమురయ్య, దుప్పటి లింగయ్య, సామనబోయిన లింగయ్య, సోమయ్య, ఏపూరి రామ్మూర్తి, దూపటి బక్కయ్య, ఏపూరి మహేష్, ఏపూరి ఐలయ్య, ఏపూరి ఎల్లయ్య, బహుజన కళాకారుడు ఏపూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశంకరాచార్య రామానుజాచార్య జయంతి వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

అద్వైత, విశిష్టాద్వైతాలను బోధించి సనాతన ధర్మాన్ని ఉద్ధరించిన అవతార పురుషులు జగద్గురు ఆదిశంకరాచార్యులు, భగవద్ రామానుజాచార్య జయంతి వేడుకలను శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న బాలల ఆధ్యాత్మిక శిక్షణా తరగతులలో భాగంగా ఈ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఆనంద శర్మలు ప్రసంగిస్తూ సనాతన ధర్మానికి విఘాతం కలుగుతూ , అంధ విశ్వాసాలు, అసమానతలు ప్రబలుతున్న వేళ సనాతన ధర్మాన్ని పరిరక్షి ంచి సమాజంలో భక్తి ప్రపత్తులను పెంపొందించి,



సమైక్యతను, సమరసతను చాటిన మహాపురుషులు ఆదిశంకరాచార్య, భగవద్ రామానుజాచార్యులు అని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు విద్యార్థులందరికీ భగవద్గీత గ్రంథాలను కానుకలుగా అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ ,దేవులపల్లి ప్రశాంతి, భాను ప్రసాద్, ఉప్పలయ్య ,శ్రీరంగం రాము, విద్యార్థులు,తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వాలీబాల్ శిక్షణలో యువకులంతా పాల్గొనాలి

*మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ కార్యక్రమాలను ఎస్ఐ పరమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ జూన్ 6వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 6గం.ల నుంచి 9గం.ల వరకు నిర్వహించే వేసవి వాలీబాల్ శిక్షణ కార్యక్రమాల్లో యువకులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల విదా ్యధికారి కాకుమాను వెంకటరెడ్డి,ఉపాధా ్యయులు పొనగండ్ల నారపరెడ్డి,కొండా ఉపేందర్రా వు,సత్యప్రసా ాద్,శ్రీమన్నాం ాయణ,రాజ శేఖర్,మోహన్‌లాల్,రషీద్,నర్సి ంహారావు,శాంతి,శైలజ,రమాదేవి,శ్రీవాణి,సు నిత,అనసూర్యతోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు,స్థానిక యువకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

*త్రిపురారం. ప్రభాతవార్త:*




బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు , ఆరోగ్య సమస్యలు తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటి నిర్మూలనకు కృషి చేద్దామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాతంగి వెంకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అశ్విత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ కమ్యూనిటీ సామాజిక కార్యకర్త జి.కవితతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా బాలికలకు 18 ఏళ్లు, బాలుర కు 21 ఏళ్ల వయసు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని, అంతకంటే తక్కువ వయసులో వివాహాలు చేస్తే శారీరక, మానసిక సమస్యలతో పాటు అనారోగ్య సమస్యలతో పాటు జన్యుపరమైన ఇతర సమస్యలు తలెత్తుతాయన్నారు. సూపర్వైజర్ వెంకట్, కమలమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి ్మ, జ్యోతి, లీలావతి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## తిరుమలగిరిలో బడిబాట కార్యక్రమం

*తిరుమలగిరి మే 2 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నాలుగవ రోజు శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహి ంచారు. పాఠశాలలో పనిచేసే స్టాఫ్ ఏడుగురు టీచర్లు మరియు ఆఫీస్ సబార్డినేట్ శుక్రవారం ఉదయం 6:45 కి ప్రారంభించి 10:30 గంలకి ముగించడం జరిగింది. ఈ నాలుగు రోజులలో మొత్తం 82మంది నూతన విద్యార్థినీ విద్యార్థులని మొత్తం ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లే విద్యార్థులు వారి తల్లిదండ్రులని కలవడం జరిగింది. పేర్లని నమోదు చేయడం జరిగింది. విద్యా హామీని ఇస్తూ మన పాఠశాల ప్రాధాన్యత గురించి తల్లిదండ్రులకి తెలియజేశారు ఈ 82 మందిలో కనీసం 40మంది పిల్లలు మా పాఠశాలకి వస్తారని బలంగా తెలిపారు నేటి నుండి తిరుమలగిరి పాత గ్రామంలో బడి బాట ప్రచారం మొదలవుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం లోపు అనగా జూన్ 1వ తేదీ లోపు పాఠశాలకి రంగులు వేయించి ఆకర్షణీయంగా చేయాలని నిర్ణయించడం జరిగింది. వారు తెలిపారు నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల నమోదు 175 నుండి 200 వరకు లిరిబి 5త్త వరకు చేర్చాలని మా పాఠశాల ఉపాధ్యాయుల బృందం దృఢ సంకల్పంతో పనిచేస్తుంది. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అశోక్ రెడ్డి. సత్తిరెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా కేంద్రం లో శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎంసెట్ పరీక్షా కేంద్రం ను జిల్లా ఎస్పి నరసింహ శుక్రవారం పరిశీలించారు. బందోబస్తు నిర్వహణలో సిబ్బంది అందరూ బాగా పని చేశారు అన్నారు. బందోబస్తు పరిశీలించారు . సూర్యాపేట జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 890 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.

## తిరునక్షత్ర వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం శ్రీ భగవత్ రామానుజాచార్యుల స్వామి తిరు నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి విశేష పూజలు నిర్వహించారు.మహిళా భక్తులచే శ్రీ మహా లక్ష్మీ ్మ విగ్రహానికి కుంకుమార్చన చేయించి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్ ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు భక్తులు అంకం భిక్షం, ముడుంబై సారిక,గవ్వ విజయ లక్ష్మీ ్మ,అహల్య,సువర్ణ,దేవరశెట్టి అనిత,సునంద, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

*పెద్ద అడిశర్లపల్లి, 02 మే ప్రభాతవార్త*మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని పల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శుక్రవారం నాడు సత్యనారాయణ ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన త్వరగా కోలుకోవాలని

## అడ్వకేట్ బొడ్డు సత్తయ్య విగ్రహ ఆవిష్కరణ



*చండూరు,2మే,ప్రభాతవార్త:*

అడ్వకేట్ బొడ్డు సత్తయ్య మూడవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సత్తయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ధంతిసభలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, అచ్చిన శ్రీనివాసులు యాదవ్, జక్కలి ఐలయ్య యాదవ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, బూడిద లింగయ్య యాదవ్, నల్పరాజు రామలింగయ్య, మలిగ యాదయ్య, బొబ్బిలి గోపాల కృష్ణ, బొడ్డు శివలింగంయాదవ్, నల్ల మధుయాదవ్, ఆవుల భిక్షంయాదవ్, బొబ్బల స్వామినాథ్ యాదవ్, దోటి చంద్రశేఖర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతో ఉద్యోగులకు గుర్తింపు

*చింతపల్లి,2మే,ప్రభాతవార్త:*



విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. శుక్రవారం చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ముత్తిలింగం హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి ఎస్ఐ యాదయ్య అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది మిగతా ఉద్యోగాలకంటే భిన్నమైనదని, ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉండేవాళ్ళు పోలీసులు మాత్రమే అన్నారు. పోలీసులు నిబద్ధతతో తమ విధులు నిర్వహించాలని సూచించారు. కొత్తగా పోలీస్ ఉద్యోగంలో చేరినవారు తమ సీనియర్‌ల ద్వారా పనిని నేర్చుకోవాలన్నారు. అనంతరం పదోన్నతి పొందిన ముత్తిలింగంను పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్లూరి లింగయ్య సేవలు మరువలేనివి



*గట్టుప్పల్,2మే,ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గట్టుప్పల్ గ్రామంలో ఒక ప్రముఖ సంఘటన జరిగింది. భూమికోసం, దున్నేవాడికి భూమి కావాలని, కూలీ వేతనాల పెంపుకోసం జరిగిన పోరాటంలో ముందుండి నిస్వార్థంగా పోరాడిన కామ్రేడ్ కల్లూరి లింగయ్య సేవలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఒక చిరు సన్మానం శుక్రవారం నిర్వహించారు. ఆనాటి పోరాటాలు నేటి ఉధ్యమాలకు మార్గదర్శకాలు అని, కామ్రేడ్ లింగయ్య చూపిన ధైర్యం, త్యాగం మాకు ప్రేరణ అన్నారు. కామ్రేడ్ లింగయ్యకు జోహార్లు అర్పిస్తూ అమరవీరుల ఆశయాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, కర్నాటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది:వీరారెడ్డి



*చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, ఆనిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో అమరులైన కార్మికుల రక్తంతో ఎర్రజెండా ఆవిర్భవించిందని, ప్రపంచ వ్యాపితంగా 8 గంటల పనివిధానం అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు తెచ్చి కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి.. కార్మికుల ప్రతికూలంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. పోరాటానికి సంకేతంగా మేడేను ప్రపంచంలోని కార్మికులంతా జరుపుకుంటారని గుర్తుచేశారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సీపీఎం దిమ్మె వద్ద ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురవీధుల గుండా నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాల చేస్తూ పురవీధుల గుండా ప్రదర్శన చేపట్టారు. నాయకులు ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, తుమ్మల పద్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, లడే రాములు, కోనేటి రాములు, ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ సభ్యురాలు విజయ, నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, గ్రామశాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్, సహాయ కార్యదర్శి దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పార్వతమ్మ, జయమ్మ, విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

*నేరేడుచర్ల,మే 2 ప్రభాతవార్త*



పదవ తరగతి ఫలితాల్లో మండలస్థాయి ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలను శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దిర్శించర్ల జిల్లా పరిషత్ కు చెందిన విద్యార్థినీ దామరచర్ల ప్రణవి 564/600 మండల ప్రధమ స్థానం, చిల్లేపల్లి గురుకుల పాఠశాలకు చెందిన కామల్లచందు ప్రియ, నిమషకవి కీర్తనలు 563 /600 ద్వితియ స్థానం సాధించగా వారిని శాలవాలు, పూలమాలతో సత్కరించారు. రూ.14వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి. కోశాధికారి యూసుఫ్, రాచకొండ అంజయ్య, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథం, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, తక్కలపల్లి నాగార్జున పాల్గొన్నారు.

## నిరుపేదకు బియ్యం పంపిణీ

*నేరేడుచర్ల మే 2 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి అంజయ్య కళావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక చలివేంద్రం వద్ద నిరుపేదకు బియ్యంతో పాటు ఆల్పాహారము, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు, దంపతులకు వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రూట్ కటింగ్ చేపించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష ్మణ్, పండుగలు సాంప్రదాయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్షీ ్మ ప్రసన్న, జోన్ చైర్మన్ గెల్లి లక్షీ ్మనరసింహారావు వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐతా కృష్ణ సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, రేపాల ఊర్మిళ, ఊటుకూరు నటరాజ్, కట్టమూరి మధు, పాల్వాయి గోపాలకృష్ణ, వాసు, చారి, గొళ్ల శ్రీనివాస్ చిత్తనురి రామకృష్ణ కందిబండ హరిప్రసాద్ చెరుకు రాము పాల్గొన్నారు

## వ్యవసాయం, చేనేత రంగాలు రాష్ట్ర ప్రభుత్వానికి రెండుకళ్ళు

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం, చేనేత రంగాలో రెండు కళ్ళు అని, రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్నా చేనేత కార్మికులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా భావించి ఇచ్చిన మాట ప్రకారం చేనేత రుణమాఫీ చేసామని రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పోచంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇండియన్ ఇన్ ట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ పోచంపల్లి లోనే ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులు ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు చేనేత రుణమాఫీ చేసి చేనేత కార్మికులకును ఆదుకున్నామన్నారు. భూదానోద్యమానికి నాంది పలికిన భూదాన్ పోచంపల్లికి రావడం చాలా సంతోషంగా ఉందని, గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో చేనేత కార్మికులు అనేక కష్టాలు అనుభవించారని ,ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేనేత రంగంలో తన ఎన్నికల వాగ్దానాలను నిర్వహించడం హర్షణీయమని, జాతీయ ఉద్యమస్ఫూర్తి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం స్వతంత్రం వచ్చినప్పటి నుండి చేనేత పరిశ్రమ అభివృద్ధికి చేనేత కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందని, అదే తరహాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా చేనేత పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని అన్నారు. సంవత్సర కాలంలో చేనేత కార్మికులకు త్రిఫ్ట పథకం కింద రూ.200 కోట్లు నిధులు విడుదల చేసిందని, పోచంపల్లి కార్మికులకే సుమారు రూ.30 కోట్లు చెందాయని, చేనేత కార్మికుల బీమా పథకంలో వయసు పరిమితిని సడలించి ప్రతి ఒక్క కార్మికుడికి వర్తించేలా చేసిందని అన్నారు. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు రూ.33 కోట్లు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, చేనేత కార్మికుల అభయ హస్తం పథకం ద్వారా షిఫ్ట్ కం, సేవింగ్ పథకం పునరాదించడం చేసి చేనేత రైతు భరోసా పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి రూ.18వేలు, అనుబంధ కార్మికుడికి రూ.6వేలు అందించడం జరిగిందని, భూదాన్ పోచంపల్లికి ఎంతో ప్రాచీన పేరు కలిగి ఉన్న ప్రాంతంలోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.

-తెలంగాణలోని అన్ని జిల్లాలకు బ్యాంక్ సేవలను అందించాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


చేనేత సదస్సు అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... రానున్న కాలంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలో పోచంపల్లి ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు సహకార వ్యవస్థ ప్రతిష్ట కొరకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జౌలి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ డైరెక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, చేనేత జోలి శాఖ జాయింట్ డైరెక్టర్ బి హిందూమతి, చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి పద్మ, ఆర్డిఓ చంద్రశేఖర్ రెడ్డి, జోలి శాఖ సంచారకుడు ఏ.శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్ , పోచంపల్లి కో అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పోచంపల్లి టౌన్ అధ్యక్షులు భారత లవకుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, భోగ విష్ణు భానుమతి, మోటే రజిత రాజు, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కుక్క కుమార్, గునిగంటి వెంకటేష్ గౌడ్, కీర్తి సంజీవ, జునుకుల జయసూర్య, సయ్యద్ అజాజ్ పోచంపల్లి అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ డాక్టర్లు రేడియాలజిస్టులపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, మే 2"ప్రభాతవార్త:

అనుమతులు, అర్హతలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్, ఆపిల్ స్కాన్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం లో ది 2404 2025న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం జరిపిన ఆకస్మిక తనిఖీ లలో గత కొన్ని సంవత్సరాలనుండి అర్హతలు లేకున్నా కుడా ఆపిల్ స్కానింగ్ సెంటర్ పేరు తో రేడియాలాజిస్ట్ ఎండిగా చలామని అవుతు, నిబంధనలకు విరుద్ధంగా ఆపిల్ స్కానింగ్ సెంటర్ నడుపుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన విషయం బయట పడినప్పటికి ఈరోజు వరకు జిల్లా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానలు కలుగుతున్నాయని. ఇదే సూర్యాపేట జిల్లా కేంద్రం లో శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్ లో డాక్టర్ సందీప్ సైతం ఎండి డాక్టర్ గా అర్హత లేకున్నా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం



ఆడుతు హాస్పిటల్ నిర్వహిస్తున్నారని, ఈ రెండు సంఘటన లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీ లో బయట పడి, సుమారు వారం రోజులు గడుస్తున్నా నేటి వరకు జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోకపోవడం సరి అయిన్ది కాదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు ధరవాత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిది ఏనిగా సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, గౌడ విద్యార్థి సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, చామకూరి మహేందర్, సిలోజు గౌతమ్, ఓర్సు మధు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనానికి పటిష్టమైన పోలీసుల భద్రత ఏర్పాట్లు

**మిస్ వరల్డ్ పోటీదారుల సందర్శన పరిశీలించిన ఐజి సత్యనారాయ**

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 2

ఈనెల 12వ తేదీన బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని నాగార్జునసాగర్ సందర్శనకు మిస్ వరల్డ్ పోటీదారులువస్తున్న సందర్భంగా 1200 నుండి 1500 మంది పోలీసులతో పూర్తిస్థాయిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, చేస్తున్నట్టు ఐజి సత్యనారాయణ తెలిపారు. మిస్ వరల్డ్పోటీదారులు సాగర్ సందర్శన సందర్భంగా గురువారం ఆయన నాగార్జునసాగర్ ను సందర్శించి టూరిజం వసతి గృహం విజయ విహార్, బుద్ధవనాన్ని సందర్శించిపరిశీలించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విజయ విహార్, బుద్ధ వనంలో సందర్శించే ప్రదేశాలను పరిశీలించి తీసుకోవలసిన భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెల10 నుండి31 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో ఎంతో ప్రతిష్టాత్మకంగా మిస్ వరల్డ్ 2025 పోటీలునిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగాచర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు ఎంతో బాధ్యత ఉందన్నారు. రాష్ట్రానికి, దేశానికిపేరు ప్రఖ్యాతులు తెచ్చేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. మిస్ వరల్డ్పోటీ లలో భాగంగా మే 12న బుద్ధ పూర్ణిమను



పురస్కరించుకొని బౌద్ధ సంప్రదాయాలకు నిలయమైఆసియా దేశాలకు సంబంధించి 30 నుండి 40 దేశాల సంబంధించి మిస్ వరల్డ్ పోటీ దారులు సాగర్ ని సందర్శించనున్నారు. మే 12న సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల నుండి ఏడు గంటల 30 నిమిషాల వరకు మిస్ వరల్డ్ పోటీదారుల సాగర్ సందర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం గ్లోబల్ఈవెంట్కు సంబంధించింది కాబట్టి ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. మిస్ వరల్డ్ పోటీవిషయంలో కొంతమంది నిరసనలు వ్యక్తం చేస్తున్న దృష్ట్యా అటువంటి వారిని ముందుగానే గుర్తించి అన్ని చర్యలుతీసుకుంటామన్నారు. ఆయన వెంట నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐలు సంపత్, వీరబాబు, వీరశేఖర్, సతీష్ రెడ్డి, ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభకు హాజరైరాష్ట్ర కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ . మే 02 .ప్రభాతవా

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేస్తూ తన అధికారిక సహాయకుడిగా తనతో పాటు ప్రజలకు సేవలు అందించిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వద్ద అధికారిక సహాయకుడిగా పనిచేస్తూ ఏప్రిల్ 30 న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎం.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ సర్వీస్ నుండి పదవి విరమణ పొందిన మధుసూదన్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ తన సహాయకుడిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తూనే తన ఉద్యోగ ధర్మానికి కూడా న్యాయం చేకూర్చిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు .. ఈ కార్యక్రమంలో జడ్పీ. సీ ఈ వో. ప్రేమ్ కరణ్ రెడ్డి. ఆర్డిఓ. అశోక్ రెడ్డి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. గుమ్మల మోహన్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్. అబ్బగోని రమేష్ గౌడ్. మార్కెట్ కమిటీ చైర్మన్. జూకూరి రమేష్. మధుసూదన్ రెడ్డి భార్య జ్యోతి ,కూతురు శ్రీనిధి, పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యోగ సంఘాల నేతలు శ్రేయోభిలాషులు పాల్గొని బొకేలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు,

## తెలంగాణ ఆదర్శంగా దేశంలో కులగణన బద్దం

మే 2 ప్రభాతవార్త తిప్పర్తి



రాహుల్ గాంధీ పోరాట ఫలితమే దేశంలో జాతి కుల గణన తెలంగాణ ఆచరించింది భారతదేశ అనుసరిస్తుందని రేవంత్ రెడ్డి నిబద్ధతకు నిదర్శనమని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారుప్రభుత్వం కులగలను చేయడానికి ఏ పరిస్థితిలో అంగీకరించినప్పటికీ ఇది భారతదేశంలో సామాజిక న్యాయానికి పెద్ద మలుపు శతాబ్దాలుగా స్వతంత్రం వచ్చిన తర్వాత దశాబ్దాలు వెనుకబడిన వర్గాలకు జరుగుతున్న అన్యా అని సర్దిద్దుకునే ప్రయత్నం చేస్తున్నందుకు అభినందనలు అని అన్నారు

## ఇంటర్ మొదటి సంవత్సరము అడ్మిషన్లు కొరకు అప్లికేషన్ చేసుకోండి.

తిరుమలగిరి మే 2 ప్రభావత వార్త. మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో!! ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్!! పెద్ద కోల సంజీవ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ నందు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి గ్రూపులకు 40 అడ్మిషన్లు చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఫీజు లేదని ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తేదీ 05/05/2025 నుండి 20/05/2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రామన్నపేట, మే2 ప్రభాతవార్త,



కళాశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రామన్నపేట తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత మార్కులు సాధించిన కాలేరు నందిని, కాలేరు శ్రేష్ట లను ఆమె వారి ఇండ్లకు వెళ్లి ఘనంగా సన్మా నించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు . ఇలాగే మరెన్నో తమ ఫలితాలను అందించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ తత్వ ప్రపంచంలో విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆమె తెలిపారు. పోటీ ప్రపంచంలో అమ్మాయిలు అబ్బాయిలతో పోటీపడి ప్రపంచంలో తీసిపోకుండా ముందుకు కదులు తున్నారని , తల్లిదండ్రులు అమ్మాయిలని తక్కువ చూపు చూడకుండా అబ్బాయిలతో సమానంగా వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాలని తెలిపారు. తమ ప్రతిభను చాటుతూ భారతదేశంలో అమ్మాయిలు ప్రతి రంగంలో అబ్బాయిల కంటే ముందున్నారని చెప్పారు. ఎవ్వరు కూడా అమ్మాయిలు అని చదువును మధ్యలో ఆపొద్దని ఆమె కోరారు యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ కళాశాలలో ఉన్నత రిజల్ట్ ని సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడున్న రోజులలో మనం ఎన్నో రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పిల్ల చదువు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి వారికి ఉన్నత చదువుల కు ప్రోత్సహిస్తున్నారు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కాలేజీలల్లో అడ్మిషన్లు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ కాలేజీలో అడ్మిషన్ చేసుకోని ఉన్నతమైన అధ్యాపకులు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రైవేట్ కాలేజీలో చేరి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఆమె హితవు పలికారు. మన జాతి మహానుభావులు జ్యోతిరాజ్ పూలే, సావిత్రి బాయ్ కన్న కలలు వారి ఆశయాలు ఇప్పుడు పూర్తవుతున్నాయని ఆమె తెలిపారు.

## రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్ సాధించిన ప్రద్యుమ్నకు అభినందనలు

మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఒరుగంటి నర్సింహారావు వాసవి కుమారుడు ప్రద్యుమ్న 10వ తరగతిలో 584 మార్కులతో రాష్ట్రంలో 10వ ర్యాంక్ సాధించి నసందర్భంగా శు క్రవారం వేద పండితులు, బంధుమిత్రులు అభినందించి ఐఐటిలో సీటు వచ్చే విధంగా చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర వ్వదించారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులందరు పశువులకు వేయించాలి


మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు, గోవులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు, అన్ని పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వీరారెడ్డి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షకు 4 కేంద్రాలు ఏర్పాటు పరీక్ష రాయనున్న 890 మంది విద్యార్థులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



నేడు జరిగే నీట్ 2025 ప్రవేశ పరీక్షను మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకు సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మోడల్ స్కూల్ ఇమాంపేట, టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ కళాశాల (బాలికలు ) ఇమాంపేట, తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల దురాజ్ పల్లి, గవర్నమెంట్ జూనియర్ కళాశాల సూర్యాపేట మొత్తం 4 పరీక్ష కేంద్రాలలో 890 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నట్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష హాల్ లోకి అనుమతి ఉంటుందని పరీక్షకి హాజరు అయ్యే విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకుంటున్నందున విద్యార్థులు ఉదయం 11:00 లకే పరీక్ష కేంద్రాలకి చేరుకోవాలని మధ్యాహ్నం 1:30 కి ఎంట్రీ గెట్ ముసివేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్‌లు, పర్సు లు, బంగారు ఆభరణాలు తదితర ఎలాంటి వస్తువులు అనుమతిలేదని తెలిపారు. ఆయా కేంద్రాల్లో కంట్రోల్ రూం, సీసీ కెమెరాలు, అవసరమైన బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహించి పరీక్షలను పక్నడ్బదిగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్ ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లు ఏర్పాటు చేసి అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగు నీరు ఉండాలన్నారు. విద్యార్థులు స్టేషనరీ వస్తువులు, మొబైల్స్ మైక్రోఫోన్లు ఇయర్ ఫోన్ తీసుకువెళ్లకూడదన్నారు. ఆభరణాలు మెటాలిక్ వస్తువులు తీసుకెళ్లొద్దు అన్నారు. ఆహార పదార్థాలు ప్యాకెట్లు నీళ్ల బాటిల్స్ తీసుకుపోవద్దని ఫుల్ హ్యాండ్ షర్ట్స్ బూట్లు ధరించవద్దన్నారు. విద్యార్థులు పెద్ద బ్యాడ్జీలు బ్రోచెస్ ధరించవద్దన్నారు. గుర్తింపు పొందిన ఐడి కార్డు తీసుకెళ్లాలన్నారు. ఆధార్ కార్డు తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటో పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో ఫార్మాట్లో ఉండాలన్నారు. పరీక్ష నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

# మే 5 నుంచి పైలెట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టాలి

## శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*భువనగిరి, మే 2 ప్రభాతవార్త :*



మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు లు , ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్, రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు లు, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పొజిషన్ లో ఉంటే తదుపరి పరిచర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సి ఉందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిస్తూ జిల్లాలో 8932 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు గాను 8162 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ ఎల్. విజయ సింగ్ , భువనగిరి ఆలేరు డి ఈ లు టీ .నాగేశ్వరరావు, ఎం శ్రీరాములు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

*సంస్థాన్ నారాయణ పురం, మే 2 ప్రభాతవార్త*



కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యమును వేగవంతంగా కాంటాలు చేయాలని మండల ప్రత్యేక అధికారి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ అన్నారు. మండలం లోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం సరి చూసి ఎలాంటి అవకతవకులు జరగకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసి అలాట్మెంట్ చేసిన రైస్ మిల్లులకు సరఫరా అయ్యేటట్లుగా చూసుకోవాల్సిందిగా అధికారులకు తెలిపినారు. వీరి వెంట తహసీల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి, జుబేరుద్దీన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరునక్షత్ర మహోత్సవం

*మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త*



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వస్వామి ఆలయంలో శుక్రవారం ప్రపంచస్థాయి పీఠాధిపతి భగవత్ రామానుజా చార్యులు పుట్టినరోజు సందర్భంగా తిరునక్షత్ర మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. సహస్రనామ కుంకుమార్చనలు, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కళాభారతిలో కెసిఆర్ పేరు తొలగించడంపై బిఆర్ఎస్ అందోళన

## -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయాలి

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*





తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కేసిఆర్ కళాభారతిలో కేసిఆర్ పేరు తొలగించడం పట్ల మిర్యాలగూడబిఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందోళన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలోకళాభారతి ఎదుట పెద్ద సంఖ్యలో అదోళన చేసిన బిఅర్స్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయంలోవినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో కట్టిన ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ పరిధిలో కవులు, కళాకారులు, సాంస్కృతిక అభిమానులకుఅందుబాటులో ఉండేలా బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.10కోట్ల నిధులతో కేసిఆర్ కళాభారతి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అదేశాల మేరకే పేరు తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారని, పాలనలో పట్టు చూపకుండా పేర్లు తొలగించడంకాదన్నారు. ప్రజా పాలన విస్మరించి యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో ఇసుక, కంకర మాఫియా చెలాయిస్తున్నారని అరోపించారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే తిప్పన వియసింహారెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులుచింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఇలియాస్‌ఖాన్, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్యయాదవ్, మగ్ధూం, మాజీ ఎంపిపి ఒగ్గు జానయ్య, పట్టణ పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మాజీద్, మాజీ కౌన్సిలర్ కుర్రా చైతన్య, పెండాల పద్మ, కోదాటి రమ, ఉమా, హతిరామ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, నాయకులు గంగుల బిక్షంయాదవ్, పున్నాటి లక్ష్మినారాయణ, ఎండి షోయబ్, బొడ్డు నందకిశోర్‌యాదవ్, మస్తాన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.